# ఎస్సీ, ఎస్టీల సంక్షేమానికి అత్యున్నత ప్రాధాన్యం




జాతీయ తెలుగు దినపత్రిక

ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

ఆదిలాబాద్

మంచిర్యాల-కుమరం భీం-నిర్మల్

శుక్రవారం 17 జూలై 2026 పేజీలు : 8


# విద్యార్థుల యూడైస్ నమోదును సకాలంలో పూర్తి చేయాలి




విద్యార్థుల యూడైస్ నమోదును సకాలంలో పూర్తి చేయాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు ఆదేశించారు. గురువారం సాయంత్రం హైదరాబాద్‌లోని రాష్ట్ర సచివాలయం నుంచి రాష్ట్ర ప్ర భుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు విద్య, వ్యవసా యం, వైద్యారోగ్యం తదితర అంశాలపై అన్ని జిల్లాల కలె క్టర్లతో

# వాన దేవుడి కరుణ కోసం.. ఆంజనేయ స్వామికి 'జలాభిషేకం'!

సకాలంలో వర్షాలు కురిసి, పచ్చని పంటలతో గ్రామం సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షిస్తూ ఆదిలాబాద్ జిల్లా నేరడిగొండ మండలంలోని బోరిగాం గ్రామంలో ఆడపడుచులు వినూత్న పూజలు నిర్వహించారు. వర్షాభావ పరిస్థితులు తొలగిపోవాలని, కరువు కాటకాలు దరిచేరకుండా ఊరంతా చల్లగా ఉండాలని కోరుకుంటూ గ్రామ మహిళలంతా ఏకతాటిపైకి వచ్చి భక్తిశ్రద్ధలతో ప్రకృతి ఆరాధనలో పాల్గొన్నారు.

## కడవలతో కాలినడకన.. భక్తితో జలాభిషేకం!

ఉదయాన్నే సాంప్రదాయ దుస్తులు ధరించి పూజా సామగ్రితో సిద్ధమైన మహిళలు, మంగళహారతులు పాడుతూ సమీపంలోని వాగు వద్దకు కాలినడకన చేరుకున్నారు. అక్కడ జలదేవతకు ప్రత్యేక పూజలు నిర్వహించి, బిందెల్లో పవిత్ర జలాలను నింపుకున్నారు. అనంతరం ఆ నీటి బిందెలను తలపై మోస్తూ, భక్తి పాటలు, కోలాటాల నడుమ ఊరేగింపుగా గ్రామంలోని శ్రీ హనుమాన్ దేవాలయానికి చేరుకున్నారు.








# పంట సాగు, విద్య, త్రాగునీరు, ప్రజారోగ్యంపై ప్రభుత్వ ప్రత్యేక దృష్టి

రాష్ట్రంలో వర్షపాతం పరిస్థితులు, వ్యవసాయ సాగు, ప్రభుత్వ విద్యా సంస్థల్లో విద్యార్థుల నమోదు, త్రాగునీటి సరఫరా, సీజనల్ వ్యాధుల నియంత్రణ తదితర అంశాలపై రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు అన్ని జిల్లాల అధికారులకు కీలక ఆదేశాలు జారీ చేశారు. గురువారం హైదరాబాద్ నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, సంబంధిత శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించారు.

# సాంఘిక సంక్షేమ గురుకులాల్లో 40 తాత్కాలిక పోస్టుల భర్తీకి చర్యలు

## 23 వరకు దరఖాస్తుల స్వీకరణ 25, 27 తేదీల్లో డెమో తరగతులు



**మంచిర్యాల, 17, జులై (ప్రజా జ్యోతి):** తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థ ఆధ్వర్యంలో జిల్లాలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలు, జూనియర్ కళాశాలల్లో ఖాళీగా ఉన్న తాత్కాలిక అధ్యాపకులు, ఉపాధ్యాయుల పోస్టుల భర్తీకి చర్యలు చేపట్టినట్లు టీజీఎస్‌డబ్ల్యూఆర్ఐఈఎస్ సమన్వయకర్త కోటూరి రామ కళ్యాణి తెలిపారు.జిల్లాలోని తొమ్మిది సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలు, జూనియర్ కళాశాలల్లో ఆంగ్ల మాధ్యమంలో బోధన నిర్వహించేందుకు అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు తెలిపారు. జూనియర్ లెక్చరర్, పీజీటీ, టీజీటీ, స్పెషల్ టీచర్ తదితర పోస్టులకు ఈ నెల 23వ తేదీ సాయంత్రం 4 గంటల వరకు లక్సెట్టిపేట సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల పాఠశాల--కళాశాలలో కార్యాలయ వేళల్లో దరఖాస్తులు అందజేయాలని సూచించారు.జూనియర్ లెక్చరర్, పీజీటీ పోస్టులకు ఈ నెల 25న, టీజీటీ, స్పెషల్ టీచర్ పోస్టులకు 27న ఉదయం 9 గంటల నుంచి తరగతి బోధన (డెమో) నిర్వహించి అభ్యర్థులను ఎంపిక చేయనున్నట్లు తెలిపారు.జూనియర్ లెక్చరర్, పీజీటీ పోస్టులకు సంబంధిత సబ్జెక్టులో కనీసం 50 శాతం మార్కులతో పీజీ డిగ్రీతో పాటు బీఈడ్ అర్హత, టీజీటీ పోస్టులకు సంబంధిత డిగ్రీలో కనీసం 50 శాతం మార్కులతో పాటు బీఈడ్ అర్హత తప్పనిసరి అని పేర్కొన్నారు. అభ్యర్థులు పూర్తి బయోడేటాతో పాటు ఒరిజినల్ ధ్రువపత్రాలు, వాటి జిరాక్స్ ప్రతులతో నిర్ణీత తేదీల్లో హాజరు కావాలని సూచించారు.జిల్లాలో మొత్తం 40 పోస్టులు ఖాళీగా ఉన్నాయని తెలిపారు. పురుషుల విభాగంలో జూనియర్ లెక్చరర్, పీజీటీ, టీజీటీ, పార్ట్‌టైం హిందీ, ఆర్ట్ టీచర్, లైబ్రేరియన్ పోస్టులు ఉండగా, మహిళల విభాగంలో జూనియర్ లెక్చరర్, పీజీటీ, టీజీటీ, పార్ట్‌టైం హిందీ, పీఈటీ/పీడీ, మ్యూజిక్ టీచర్, క్రాఫ్ట్ టీచర్, లైబ్రేరియన్, స్టాఫ్ నర్స్ పోస్టులు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. బాలికల విద్యాసంస్థల్లో పనిచేయడానికి మహిళా అభ్యర్థులు మాత్రమే అర్హులని, ఎంపిక కమిటీ నిర్ణయం మేరకు ఖాళీల్లో మార్పులు ఉండే అవకాశం ఉందన్నారు.అలాగే జూన్ 27న లక్సెట్టిపేటలో నిర్వహించిన పార్ట్‌టైం టీచర్ల ఎంపిక డెమోకు హాజరైన అభ్యర్థులు కూడా తిరిగి దరఖాస్తు చేసుకోవచ్చని కోటూరి రామ కళ్యాణి తెలిపారు.

# నాయకులకు కాంగ్రెస్ షాక్..




ఇక పాలాభిషేకాలు, జలాభిషేకాలకు నో...!



TELANGANA PRADESH CONGRESS COMMITTEE
GANDHI BHAVAN, HYDERABAD-500001.

T. Kumar Rao
Vice-President

CIRCULAR LETTER – 16-7-2026

Dear friend,

It has been decided that **milk ablutions (Paalabhishekam)** and **water ablutions (Jalabhishekam)** shall not be performed under any circumstances at any Congress Party programme, irrespective of the occasion or venue. This decision has been taken in accordance with the directions of **Ms. Meenakshi Natarajan, In-Charge of AICC for Telangana** and every party functionary is required to adhere to it strictly. Such practices are completely contrary to the ideology and principles of the Congress Party which involves wastage of food items.

Specifically, when people face malnutrition instead of food items distribution programs may be undertaken.

Further, it has been observed that during the visits of senior party leaders across the State, some leaders have been using **JCBs, bulldozers, and other heavy machinery** to place oversized garlands on them. This practice is strictly prohibited. As these vehicles are symbols of oppression. From now onwards, the use of such vehicles or machinery for garlanding party leaders will also invite disciplinary action.

T. KUMAR RAO

copies to all MPs, MLAs, MLCs, PCC Frontal Organizations, Departments, Cells and DCC Presidents.

**మంచిర్యాల , 16, జూలై (ప్రజాజ్యోతి):** తెలంగాణ కాంగ్రెస్ పార్టీ కీలక నిర్ణయం తీసుకుంది. ఇకపై పార్టీ కార్యక్రమాల్లో నాయకులకు పాలాభిషేకాలు, జలాభిషేకాలు చేయడంపై పూర్తి నిషేధం విధించింది. అలాగే జేసీబీలు, బుల్డోజర్లు వంటి భారీ యంత్రాలతో భారీ దండలు వేయడాన్ని కూడా కఠినంగా నిషేధించింది. ఈ మేరకు తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (టీపీసీసీ) ఉపాధ్యక్షుడు టి. కుమార్ రావు గురువారం సర్క్యులర్ జారీ చేశారు. అఖిల భారత కాంగ్రెస్ కమిటీ (ఏఐసీసీ) తెలంగాణ ఇన్‌చార్జి మీనాక్షి నటరాజన్ ఆదేశాల మేరకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు సర్క్యులర్‌లో పేర్కొన్నారు. పాలాభిషేకాలు, జలాభిషేకాలు కాంగ్రెస్ సిద్ధాంతాలకు విరుద్ధమని, ఆహార పదార్థాల వృథాను ప్రోత్సహించకూడదనే ఉద్దేశంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు వివరించారు. పాలు, నీటిని వృథా చేయకుండా వాటిని పేదలకు, అవసరమైన వారికి అందించే సేవా కార్యక్రమాలు నిర్వహించాలని పార్టీ నాయకులు, కార్యకర్తలకు సూచించారు. అలాగే జేసీబీలు, బుల్డోజర్లు వంటి భారీ యంత్రాలతో నాయకులకు దండలు వేయడం అణచివేతకు చిహ్నంగా భావిస్తున్నందున అలాంటి కార్యక్రమాలకు కూడా పూర్తిగా నిషేధం విధించారు. ఈ ఆదేశాలను ఉల్లంఘించే వారిపై పార్టీ క్రమశిక్షణ చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ఈ సర్క్యులర్‌ను ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, డీసీసీ అధ్యక్షులు, పీసీసీ అనుబంధ విభాగాలకు పంపించారు. గతంలో అధికారంలో ఉన్న టీఆర్ఎస్ (ప్రస్తుత బీఆర్ఎస్) హయాంలో పాలాభిషేకాలు, జలాభిషేకాలు, భారీ దండల సంస్కృతి విస్తృతంగా కనిపించింది. అనంతరం అదే తరహా కార్యక్రమాలు కాంగ్రెస్, బీజేపీ పార్టీల్లోనూ కొనసాగుతున్నాయి. ఈ నేపథ్యంలో ఆహార పదార్థాల వృథాను అరికట్టడం, సేవా కార్యక్రమాలకు ప్రాధాన్యం ఇవ్వాలనే లక్ష్యంతో కాంగ్రెస్ ఈ నిర్ణయం తీసుకున్నట్లు రాజకీయ వర్గాలు భావిస్తున్నాయి. అయితే ఈ నిర్ణయంపై భిన్నాభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. అభిమానంతో, ప్రేమతో కార్యకర్తలు ఇలాంటి కార్యక్రమాలు నిర్వహిస్తారని కొందరు అభిప్రాయపడుతుండగా, పాలు వంటి ఆహార పదార్థాలను వృథా చేయకుండా పేదలకు అందించడం సమాజానికి మేలు చేస్తుందనే అభిప్రాయం మరికొందరు వ్యక్తం చేస్తున్నారు. మొత్తానికి కాంగ్రెస్ తాజా నిర్ణయం రాష్ట్ర రాజకీయాల్లో చర్చనీయాంశంగా మారింది.

## తెలుగు భాషను సంస్కృతిగా భావించి విద్యార్థులకు బోధించాలి

### జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి. చంద్రయ్య



**మంచిర్యాల , 16, జూలై (ప్రజాజ్యోతి):** ప్రతీకగా భావించి విద్యార్థులకు బోధించాలని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి. చంద్రయ్య తెలుగు భాష ఉపాధ్యాయులకు సూచించారు. గురువారం జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన తెలుగు భాషా శిక్షణ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. శిక్షణలో నేర్చుకున్న వినూత్న బోధనా పద్ధతులను పాఠశాల స్థాయిలో సమర్థవంతంగా అమలు చేసి విద్యార్థుల్లో తెలుగు భాషపై ఆసక్తి, అభిరుచిని పెంపొందించాలని కోరారు. ప్రస్తుతం ఇతర భాషల ప్రభావం కారణంగా తెలుగు బోధన కొంత సవాలుగా మారిందని పేర్కొంటూ, ఆ పరిస్థితిని అధిగమించేందుకు ఉపాధ్యాయులు సృజనాత్మక బోధనా విధానాలను అవలంబించాలని సూచించారు. కథలు, కవితలు, పద్యాలు, నాటికలు వంటి సాహిత్య ప్రక్రియలను బోధనలో భాగంగా ఉపయోగించడం ద్వారా విద్యార్థుల్లో భాషా నైపుణ్యాలు, సృజనాత్మకత పెంపొందుతాయని తెలిపారు. శిక్షణలో పొందిన అనుభవాలను తరగతి గదిలో సమర్థవంతంగా వినియోగించి తెలుగు భాషకు మరింత ప్రాధాన్యత కల్పించాలని ఉపాధ్యాయులను కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కోర్సు కో-ఆర్డినేటర్ జంబోజు సత్తయ్య, శిక్షణ కేంద్ర ఇన్‌చార్జి బోనగిరి శ్రీనివాస్, జిల్లా స్థాయి డి.ఆర్.పి.లు, తెలుగు భాష ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## రక్షణ కల్పించాలని మహిళ ఆవేదన.



**మందమర్రి, జూలై 16(ప్రజాజ్యోతి ):** వివాహం పేరుతో మోసపోయానని, చాలా కాలంగా మానసిక, శారీరక వేధింపులకు గురవుతున్నానని ఆరోపిస్తూ బాధితురాలు స్వరూప రాణి గురువారం మందమర్రి ప్రెస్ క్లబ్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో తన గోడును వినిపించారు. తనకు, తన పిల్లలకు ప్రాణహాని ఉందని, వెంటనే పోలీసు రక్షణ కల్పించాలని ఆమె విజ్ఞప్తి చేశారు. తన మొదటి భర్త మరణించిన అనంతరం ఉద్యోగం చేసుకుంటూ జీవనం సాగిస్తున్న సమయంలో శ్రీశైలం అనే వ్యక్తితో పరిచయం ఏర్పడిందని అనంతరం తనను వివాహం చేసుకున్నారని బాధితురాలు తెలిపారు. వివాహం తర్వాత తన పై శారీరక, మానసిక వేధింపులకు గురిచేస్తున్నాడని ఆరోపించారు. శ్రీశైలంకు గతంలోనే వివాహాలు జరిగాయని తనకు తెలిసిందని పేర్కొన్నారు. వేధింపులు భరించలేక 2025 సెప్టెంబర్ 6న పోలీసులకు ఫిర్యాదు చేశానని, అనంతరం పరస్పర అంగీకారంతో విడాకుల ప్రక్రియ ప్రారంభించామని తెలిపారు. ఈ నెల 22న విడాకుల కేసు విచారణ ఉందని చెప్పారు. ఇటీవల తన నివాసానికి కొందరితో కలిసి వచ్చి దౌర్జన్యానికి పాల్పడ్డారని, బెదిరింపులకు గురిచేశారని, తనను విధులకు వెళ్లే సమయంలో, పిల్లల పాఠశాల వద్ద కూడా వెంబడిస్తున్నాడని ఆరోపించారు. పలుమార్లు పోలీసులను ఆశ్రయించిన తగిన చర్యలు తీసుకోలేదని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. తనకు, తన పిల్లలకు తక్షణమే పోలీసు రక్షణ కల్పించి తన ఫిర్యాదు పై సమగ్ర విచారణ జరిపి న్యాయం చేయాలని బాధితురాలు పోలీసు ఉన్నతాధికారులను మీడియా సమావేశం ద్వారా కోరారు.

# చదువుల తల్లికి రూ.20 వేల ఆర్థిక సహాయం అందించిన బూర రవీందర్



**మంచిర్యాల , 16, జూలై (ప్రజాజ్యోతి):** ఉన్నత విద్య అభ్యసించాలనే లక్ష్యంతో ముందుకు సాగుతున్న నిరుపేద విద్యార్థినికి ప్రజావాణి సొసైటీ ఆధ్వర్యంలో తెలంగాణ రాజ్యాధికార పార్టీ (టీఆర్పీ) నస్పూర్ మండల నాయకుడు బూర రవీందర్ రూ.20 వేల ఆర్థిక సహాయం అందించారు. మంచిర్యాల జిల్లా నస్పూర్ మండలానికి చెందిన అడిచర్ల రూపాదేవి, సతీష్ దంపతుల పెద్ద కుమార్తె అడిచర్ల లక్ష్మీ ప్రసన్న కష్టపడి చదివి హైదరాబాద్‌లోని ఎంఎల్ఆర్ఐటీ ఇంజినీరింగ్ కళాశాలలో కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజినీరింగ్ (సీఎస్ఈ) మొదటి సంవత్సరంలో సీటు సాధించింది. అయితే కళాశాలలో డొనేషన్ రూపంలో రూ.1,15,000 చెల్లించాల్సి ఉండగా, కుటుంబ ఆర్థిక పరిస్థితి బలహీనంగా ఉండటంతో చదువు కొనసాగించేందుకు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ విషయం ప్రజావాణి సొసైటీ నాయకులకు తెలియడంతో వారు టీఆర్పీ నస్పూర్ మండల నాయకుడు బూర రవీందర్ దృష్టికి తీసుకెళ్లగా, వెంటనే స్పందించిన ఆయన విద్యార్థినికి రూ.20 వేల చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా బూర రవీందర్ మాట్లాడుతూ, ఆర్థిక ఇబ్బందుల కారణంగా ప్రతిభావంతులైన విద్యార్థుల చదువు మధ్యలో ఆగిపోకూడదని అన్నారు. సమాజంలో ఉన్న దాతలు, సేవాభావం కలిగిన వారు ముందుకు వచ్చి విద్యార్థిని ఉన్నత విద్యకు తోడ్పాటు అందించాలని కోరారు. విద్యార్థిని తల్లి రూపాదేవి మాట్లాడుతూ, పద్మశాలి సంఘం నుంచి కొంత ఆర్థిక సహాయం అందిందని, ప్రజావాణి సొసైటీ ఆధ్వర్యంలో బూర రవీందర్ రూ.20 వేల సహాయం చేయడం ఎంతో ఆనందంగా ఉందని తెలిపారు. ప్రస్తుతం కళాశాల ఫీజుల కోసం ఇంకా రూ.65 వేల అవసరం ఉందని, దాతలు సహాయం చేసి తన కుమార్తె చదువుకు అండగా నిలవాలని విజ్ఞప్తి చేశారు. విద్యార్థినికి సహాయం చేయాలనుకునే దాతలు ప్రజావాణి సొసైటీ యూకో బ్యాంక్ ఖాతా నంబర్: 35640210000366, ఐఎఫ్ఎస్‌సీ కోడ్: ఖజదీూ0003564కు విరాళాలు పంపవచ్చని, లేదా విద్యార్థిని లక్ష్మీ ప్రసన్న ఫోన్‌పే/ గూగుల్‌పే నంబర్ 7075444437కు నేరుగా ఆర్థిక సహాయం అందించవచ్చని సొసైటీ నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజావాణి సొసైటీ అధ్యక్షుడు మహేష్ వర్మ, పడాల శివతేజ, టీఆర్పీ మండల నాయకుడు బొంగోని విద్యాసాగర్ తదితరులు పాల్గొన్నారు.

# ఓటు హక్కును కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి పౌరుడి పై ఉంది ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్

## సర్ సర్వే పైన ప్రజలకు అవగాహన కల్పించాల్సిన బాధ్యత బూత్ ఏజెంట్లదే

## కడెం దస్తురాబాద్ మండలాల కాంగ్రెస్ పార్టీ సమావేశం

## కార్యకర్తలను ఆదుకుంటాం బొజ్జపటేల్ వెల్లడి





**ఖానాపూర్ జూలై 16 (ప్రజా జ్యోతి )** ఓటు హక్కును కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి పౌరుడు పై ఉందని సర్ సర్వేను ప్రజలకు అవగాహన కలిగేలా కాంగ్రెస్ పార్టీ బూత్ నాయకులు శ్రద్ధ వహించాలని కార్యకర్తల కష్టసుఖాల్లో తాను పాలుపంచుకుంటానని ఎమ్మెల్యే బొజ్జు పటేల్ గురువారం అన్నారు ఖానాపూర్ నియోజకవర్గం లోని కడెం,దస్తురాబాద్ మండలాల బి ఎల్ ఏ - 2 కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తల సమావేశంలో పాల్గొన్న నిర్మల్ డిసిసి,ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ ముందుగా సర్ సర్వే పైన అవగాహన కల్పించారు. ఓటు హక్కు లేకుంటే సమాజంలో విలువ ఉండదు,ఓటు హక్కుతోనే ఎవరినైనా ప్రశ్నించే అర్హత మనకు ఉంటుంది అని,ప్రతి ఒక్కరు బాధ్యతగా ఎన్యూమరేషన్ ఫార్మ్స్ అధికారులకు అందించి గ్రామాల్లో పూర్తి స్థాయిలో సర్వే పూర్తి చేసుకోవాలని, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, నాయకులు బూత్ ఏజెంట్లు బాధ్యతతో సర్వే పట్ల ప్రజలకు అవగాహన కల్పించాలి అన్నారు.

**కార్యకర్తలకు అండగా ఉంటా :-** పిడికెడు కార్యకర్తలతో నియోజకవర్గంలో ఎమ్మెల్యే గా గెలిచిన మనం,ఎన్నో కష్టాలు ఎదుర్కొని గెలిచాం,ప్రస్తుత పరిస్థితుల్లో ముందు వచ్చిన తరువాత కాంగ్రెస్ పార్టీలో చేరిన అందరూ మన కుటుంబసభ్యులే అని,కొత్త పాత తేడా లేకుండా కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను ప్రజలలోకి తీసుకెళ్లాలని,కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు ఎలాంటి కష్టం వచ్చిన నేను అండగా నిలుస్తానని సమావేశంలో హామీ ఇచ్చారు ,,కొందరికి పనులు కల్పిస్తూ,మరి కొందరికి నామినేటెడ్ పదవులు తప్పకుండా అవకాశం వచ్చేలా చూస్తా మనీ అన్నారు చివరి వరకు పార్టీని నమ్ముకున్న ప్రతి ఒక్కరికి న్యాయం జరిగేలా చేస్తామని తెలిపారు అనంతరం21 లక్షల 52 వేల సీఎం సహాయ నిధి చెక్కులను ఎమ్మెల్యే కడెం,దస్తూరాబాద్ మండలాల లబ్ధిదారులకు కాంగ్రెస్ నాయకులతో కలిసి పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో కడెం దసరా బాద్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## పోచమ్మ ఆలయంలో బోరు ప్రారంభం.



**మందమర్రి, జూలై 16(ప్రజాజ్యోతి ):**మందమర్రి 24వ వార్డు పోచమ్మ దేవాలయంలో నెలకొన్న నీటి సమస్యకు పరిష్కారంగా గురువారం కొత్త బోరును ప్రారంభించారు. స్థానిక మహిళల విజ్ఞప్తి మేరకు కార్మిక శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి, పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ చొరవతో మున్సిపల్ అధికారులు బోరు ఏర్పాటు చేశారని అఖిల భారత యాదవ మహాసభ జిల్లా అధ్యక్షుడు, కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు బండి సదానందం యాదవ్ తెలిపారు. ఆలయ నీటి సమస్య పరిష్కారమైనందుకు స్థానికులు మంత్రి, ఎంపీకి కృతజ్ఞతలు తెలిపారు.కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, 24వ వార్డు ప్రజలు పాల్గొన్నారు.

## శ్రీ విశ్వనాథ ఆలయ పాలకమండలి చైర్మన్ పదవిని బీసీలకు కేటాయించాలి

### జిల్లా కలెక్టర్‌కు బీసీ సమాజ్ వినతి



**మంచిర్యాల , 16, జూలై (ప్రజాజ్యోతి):** మంచిర్యాల పట్టణంలోని శ్రీ విశ్వనాథ ఆలయ పాలకమండలి చైర్మన్ పదవిని బీసీ సామాజిక వర్గానికి కేటాయించడంతో పాటు, పాలకమండలిలో బీసీ, ఎస్సీ, ఎస్టీ, మహిళలు, ఇతర సామాజిక వర్గాలకు సముచిత ప్రాతినిధ్యం కల్పించాలని కోరుతూ బీసీ సమాజ్ రాష్ట్ర కార్యదర్శి, ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా అధ్యక్షులు నరెడ్ల శ్రీనివాస్ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్‌కు గురువారం వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా నరెడ్ల శ్రీనివాస్ మాట్లాడుతూ, శ్రీ విశ్వనాథ ఆలయ పాలకమండలి చైర్మన్ పదవిని గత అనేక సంవత్సరాలుగా ఒకే సామాజిక వర్గానికి చెందిన వ్యక్తులకే కేటాయించడం సామాజిక న్యాయ స్ఫూర్తికి విరుద్ధమని పేర్కొన్నారు. రాష్ట్రంలో అత్యధిక జనాభా కలిగిన బీసీలతో పాటు ఎస్సీ, ఎస్టీ, ఇతర వెనుకబడిన వర్గాలకు కూడా ఆలయ పాలనలో నాయకత్వ అవకాశాలు కల్పించేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. భారత రాజ్యాంగంలోని ఆర్టికల్స్ 14, 15, 16, 38, 46 స్ఫూర్తికి అనుగుణంగా ఆలయ పాలకమండలి నియామకాల్లో సమాన అవకాశాలు, పారదర్శకత, సామాజిక న్యాయం పాటించాలని విజ్ఞప్తి చేశారు. ఇప్పటి వరకు జరిగిన నియామకాలపై సమీక్ష నిర్వహించి, రాబోయే పాలకమండలి నియామకంలో చైర్మన్ పదవిని బీసీ సామాజిక వర్గానికి కేటాయించేలా ఎండోమెంట్స్ శాఖకు తగిన సూచనలు చేయాలని జిల్లా కలెక్టర్‌ను కోరినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీసీ సమాజ్ జిల్లా ఉపాధ్యక్షులు బొలిశెట్టి లక్ష్మణ్, జిల్లా నాయకులు పెద్దపెల్లి సూరయ్య, చల్ల విజయ్ కుమార్, కొండ రాజు, కుడుక మోహన్ తదితరులు పాల్గొన్నారు.

# పదోన్నతితో బాధ్యత మరింత పెరుగుతుంది

## సీపీ అంబర్ కిషోర్ ఝా

**మంచిర్యాల , 16, జూలై (ప్రజాజ్యోతి):** పోలీసు శాఖలో పదోన్నతి పొందిన ప్రతి అధికారి బాధ్యతలను మరింత సమర్థవంతంగా, నిజాయితీతో, నిబద్ధతతో నిర్వర్తించాలని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా సూచించారు. ఏఎస్ఐలుగా విధులు నిర్వహిస్తూ ఎస్ఐలుగా పదోన్నతి పొందిన ఎ. సత్తయ్య, పి. వెంకన్న గౌడ్, ఎం.ఎ. హబీబ్ గురువారం పోలీస్ కమిషనర్‌ను మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ సందర్భంగా సీపీ వారి భుజాలపై పదోన్నతి చిహ్నాలను అలంకరించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ, పదోన్నతి ప్రతి ఉద్యోగి సేవలకు గుర్తింపేనని, అదే సమయంలో బాధ్యతలను మరింత పెంచుతుందని అన్నారు. ప్రజలకు మెరుగైన సేవలు



అందించేందుకు క్రమశిక్షణ, అంకితభావం, నిజాయితీతో విధులు నిర్వహిస్తూ ఉన్నతాధికారుల విశ్వాసాన్ని నిలబెట్టుకోవాలని సూచించారు. శాంతి భద్రతల పరిరక్షణలో ప్రజల నమ్మకాన్ని మరింత పెంచే విధంగా విధులు నిర్వర్తించాలని పదోన్నతి పొందిన అధికారులకు ఆకాంక్షలు తెలిపారు.

## విశ్వశాంతి మార్గం యోగ

**-మానసిక శారీరక ఉల్లాసానికి దోహదపడుతుంది**

**-మనో నేత్రం సృజనాత్మకత అభివృద్ధి**

**-మంచి అలవాట్లకు మార్గం**




**బోథ్, జూలై 16 (ప్రజా జ్యోతి)** బోథ్ మండలములోని జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాల కౌఠ (బి)లో ఆరోగ్య పాఠశాల 3.0 కార్యక్రమంలో భాగంగా యోగ శిక్షకురాలు మునిగెల యోగిత యోగాపై అవగాహన కల్పించి, వారితో యోగాసనాలు వేయించారు. ప్రతిరోజు ఉదయం యోగా చేస్తే మానసిక ఒత్తిడిని జయించవచ్చు అని అలాగే చదువుకునే సమయంలో ఏకాగ్రత పెరుగుతుంది అని అలాగే అధికంగా చరవాణి వాడటం కూడా తగ్గుతుంది అని వివరించారు. పాఠశాల అసెంబ్లీ సమయములో ముఖ్యంగా జ్ఞాన ముద్ర, ప్రాణ ముద్ర, శూన్య ముద్ర ,సూర్య ముద్ర, మానసికంగా దృఢంగా ఉండే విధంగా ఉపయోగ పడుతుంది అని తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయు లు శశిధర్ రెడ్డి, పీడీ యశోధర,ఉపాధ్యాయ బృందం శ్రీనివాస్ రెడ్డి,ప్రకాష్ సుదర్శన్ గౌడ్ విదార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# ఆషాఢ బోనాలు తెలంగాణ భక్తి, సంస్కృతి, ఆత్మగౌరవానికి ప్రతీక

**సామాజిక విశ్లేషకులు ఆళవందార్ వేణు మాధవ్**



**మంచిర్యాల , 16, జూలై (ప్రజాజ్యోతి):** తెలంగాణలో అత్యంత వైభవంగా నిర్వహించే ఆషాఢ బోనాలు భక్తి, సంస్కృతి, చారిత్రక వారసత్వం, సామాజిక ఐక్యతకు ప్రతీకగా నిలుస్తాయని సామాజిక విశ్లేషకులు ఆళవందార్ వేణు మాధవ్ అన్నారు. ఆషాఢ మాసంలో జరిగే బోనాల పండుగ తెలంగాణ ప్రజల విశ్వాసం, సంప్రదాయాలు జానపద కళలు, ప్రాంతీయ ఆత్మగౌరవాన్ని ప్రతిబింబించే మహోత్సవమని పేర్కొన్నారు. ఒకప్పుడు మహమ్మారుల నుంచి ప్రజలను రక్షించాలంటూ మహంకాళి అమ్మవారికి చేసిన మొక్కుబడే నేటి బోనాల సంప్రదాయానికి మూలమని తెలిపారు. 'బోనం' అంటే నైవేద్యమని, బియ్యం, పాలు, బెల్లంతో వండిన అన్నాన్ని పసుపు, కుంకుమ, వేపాకులతో అలంకరించి మహిళలు తలపై మోసుకుని అమ్మవారికి సమర్పించడం ఈ పండుగలో ప్రధాన ఘట్టమన్నారు. సంప్రదాయ వస్త్రధారణలో మహిళలు భక్తిశ్రద్ధలతో పాల్గొనడం తెలంగాణ సంస్కృతికి ప్రతీకగా నిలుస్తుందని తెలిపారు. బోనాల వేడుకల్లో పోతురాజు నృత్యం, ఘటాల ఊరేగింపులు, రంగం కార్యక్రమం, డప్పు కళాకారుల ప్రదర్శనలు, ఒగ్గుకథలు, జానపద గీతాలు ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తాయని, ఇవి తెలంగాణ జానపద కళలను భావితరాలకు పరిచయం చేస్తున్నాయని వివరించారు. హైదరాబాద్ లోని గోల్కొండ జగదాంబిక ఆలయం, సికింద్రాబాద్ ఉజ్జయిని మహంకాళి ఆలయం, లాల్‌దర్వాజా మహంకాళి ఆలయా ల్లో జరిగే బోనాల ఉత్సవాలు దేశవ్యాప్తంగా ప్రసిద్ధి చెందాయని, తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం తర్వాత ప్రభుత్వం బోనాలను అధికారిక రాష్ట్ర పండుగగా గుర్తించడం ద్వారా ఈ ఉత్సవాల వైభవం మరింత పెరిగిందన్నారు. బోనాలు కుల, మత, వర్గ భేదాలకు అతీతంగా ప్రజలను ఒక్కతాటిపైకి తీసుకువచ్చే సామాజిక ఐక్యతకు ప్రతీక అని పేర్కొన్నారు. అలాగే ఈ పండుగ వల్ల పూల వ్యాపారులు, మట్టి కుండల తయారీదారులు చీరల వ్యాపారులు, జానపద కళాకారులు, చిన్న వ్యాపారులు, ఆహార విక్రేతలకు ఉపాధి, ఆదాయం పెరుగు తుందని తెలిపారు. అయితే బోనాల నిర్వహణలో శబ్ద కాలుష్యం, ప్లాస్టిక్ వినియోగం, ట్రాఫిక్ సమస్యలు, పరిశుభ్రత, భక్తుల రద్దీ నియంత్రణ వంటి అంశాలపై ప్రత్యేక శ్రద్ధ అవసరమన్నారు. పర్యావరణహిత బోనాల నిర్వహణకు ప్రతి ఒక్కరూ సహకరించాలని, ప్లాస్టిక్‌కు బదులుగా పర్యావరణానికి అనుకూలమైన వస్తువులను వినియోగించాలని సూచించారు. ప్రస్తుత తరం యువతకు బోనాల చరిత్ర, ఆధ్యాత్మికత, సాంస్కృతిక ప్రాధాన్యంపై అవగాహన కల్పించడం అత్యంత అవసరమని, పాఠశాలలు, కళాశాలలు, సాంస్కృతిక సంస్థలు ఈ దిశగా కార్యక్రమాలు చేపట్టాలని కోరారు. తెలంగాణ ఉన్నతకాలం బోనాల వైభవం భక్తి, సంస్కృతి, సామాజిక ఐక్యత, ఆత్మగౌరవానికి చిరస్థాయిగా నిలిచి భావితరాలకు స్ఫూర్తిగా కొనసాగాలని సామాజిక విశ్లేషకులు ఆళవందార్ వేణు మాధవ్ ఆకాంక్షించారు.

## సాకేరలో ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశానికి హాజరైన బోత్ నియోజకవర్గ ఇన్చార్జి



**సోనాల, జూలై 16 ( ప్రజాజ్యోతి ):**సోనాల మండలంలోని సాకెర గ్రామంలోని ఇందిరమ్మ ఇంటి గృహ ప్రవేశ కార్యక్రమానికి బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఆడే గజేందర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన రిబ్బన్ కట్ చేసి నూతన గృహాన్ని ప్రారంభించి, కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు ఈ సందర్భంగా ఆడే గజేందర్ మాట్లాడుతూ, ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం పేదల సొంతింటి కలను నిజం చేస్తోందని అన్నారు. ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా అర్హులైన నిరుపేద కుటుంబాలకు శాశ్వత నివాసాన్ని అందించడం ప్రభుత్వ సంకల్పమని పేర్కొన్నారు. ఆయన వెంట ఆత్మ చైర్మన్ గొల్ల రాజు యాదవ్ మండల సర్పంచ్ ల అధ్యక్షుడు వినోద్, సర్పంచ్ లు పూజ సంగ్రామ్, శ్రీరామ్,బోథ్ మాజీ మార్కెట్ చైర్మన్ నారాయణ సింగ్ డిసిసి డైరెక్టర్లు పోశెట్టి, హరి సింగ్, మండల అధ్యక్షులు గాజుల పోతన్న, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఖాఖాజీ, రామచందర్, బీమ్ రావ్ పాటిల్ సుదర్శన్,సోమన్న,రహీం, సంజీవ్,బుక రాములు,సద్దాం,కసిరీ పోతన్న,గుడాలఅనీష్, బుచ్చన్న, తదితరులు పాల్గొన్నారు.

## నస్పూర్‌లో ఈ నెల 18న ఉచిత ఆయుర్వేద వైద్య శిబిరం

**సింగరేణి ఉద్యోగులు, కుటుంబ సభ్యులు, స్థానికులు సద్వినియోగం చేసుకోవాలి**

**శ్రీరాంపూర్ ఏరియా జీఎం మునిగంటి శ్రీనివాస్**



**మంచిర్యాల , 16, జూలై (ప్రజాజ్యోతి):** సింగరేణి సంస్థ ఆధ్వర్యంలో శ్రీరాంపూర్ ఏరియాలో ప్రతి నెల నిర్వహించే ఉచిత ఆయుర్వేద వైద్య శిబిరాన్ని ఈ నెల 18వ తేదీన నస్పూర్ కాలనీలోని మనోరంజన్ సముదాయ్‌లో నిర్వహిస్తున్నట్లు శ్రీరాంపూర్ ఏరియా జనరల్ మేనేజర్ మునిగంటి శ్రీనివాస్ తెలిపారు. శనివారం ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు ఈ వైద్య శిబిరం కొనసాగు తుందని, హైదరాబాద్‌లోని మాతా రీసెర్చ్ సెంటర్కు చెందిన ప్రముఖ ఆయుర్వేద వైద్య నిపుణులు డాక్టర్ విశ్వానాథ మహర్షి ఆధ్వర్యంలో ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన మందులను ఉచితంగా అందజేయనున్నట్లు తెలిపారు. ఈ శిబిరంలో దీర్ఘకాలిక వ్యాధులైన రక్తపోటు (బీపీ), మధుమేహం (షుగర్), మలబద్ధకం, పక్షవాతం, కీళ్ల నొప్పులు, వెన్నునొప్పి తదితర ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్న వారికి వైద్య పరీక్షలు నిర్వహించి తగిన చికిత్స, మందులు అందించనున్నట్లు తెలిపారు. సింగరేణి ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులు, నస్పూర్ పరిసర ప్రాంతాల ప్రజలు ఈ ఉచిత ఆయుర్వేద వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని శ్రీరాంపూర్ ఏరియా జనరల్ మేనేజర్ మునిగంటి శ్రీనివాస్ కోరారు.

# ఎస్సీ, ఎస్టీల సంక్షేమానికి అత్యున్నత ప్రాధాన్యం

## అట్రాసిటీ కేసుల పరిష్కారం లో జాప్యం వద్దు

## అధికారులకు రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య ఆదేశం





**ఆదిలాబాద్ బ్యూరో, జూలై 16, (ప్రజా జ్యోతి)** ఎస్సీ ఎస్టీల సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని, అట్రాసిటీ కేసుల పరిష్కారంలో ఏ మాత్రం జాప్యం చేయవద్దని తెలంగాణ రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య అన్నారు.ఎస్సీ, ఎస్టీ వర్గాల సంక్షేమం, అభివృద్ధికి ప్రభుత్వం అమలు చేస్తున్న పథ కాలు ప్రతి అర్హుడికి క్షేత్రస్థాయిలో అందేలా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చై ర్మన్ బక్కి వెంకటయ్య ఆదేశించారు. ఎస్సీ, ఎస్టీలపైన మోదైన అట్రాసిటీ కేసుల దర్యాప్తు, విచారణలో ఎలాంటి జాప్యానికి తావివ్వకుండా పెండింగ్ కేసులను ప్రత్యేక దృష్టితో త్వరితగతిన పరి ష్కరించాలని సూచించారు. గురువారం కలెక్టరేట్ సమా వేశ మందిరంలో జిల్లా కలెక్టర్ రాజర్షిషా అధ్యక్షతన నిర్వహించిన ఉన్నతస్థాయి సమీక్ష సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ముందుగా పూల మొక్కలతో కమిషన్ చైర్మన్, సభ్యులకు జిల్లా కలెక్టర్, ఎస్పీ, అధికారులు స్వాగతం పలికారు. అనంతరం పోలీసు గౌరవ వందనం స్వీకరించారు. జిల్లాలో ఎస్సీ, ఎస్టీ సంక్షేమ పథకాల అమలు, అట్రాసిటీ కేసులు, భూ సమస్యలు, రిజర్వేషన్ అమలు, సబ్‌ప్లాన్ నిధుల వినియోగం తదితర అంశాల పై శాఖల వారీగా సమీక్ష నిర్వహించారు.సమీక్ష సందర్భంగా జిల్లాలో అమలవు తున్న సంక్షేమ పథకాల పు రోగతి, అట్రాసిటీ కేసుల నమోదు, దర్యాప్తు, ఛార్జిషీట్ల దాఖలు, బాధితులకు పరిహారం చెల్లింపు, ప్రభుత్వ విద్యాసంస్థల్లో చదువుతున్న ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు అందుతున్న సదుపాయాలు, అంబేద్కర్ ఓవర్సీస్ విద్యాపథకం, కులాంతర వివాహాల ప్రోత్సాహకాలు, ఇందిరమ్మ ఇండ్లు, ఉపాధి హామీ పథకం అమలుపై చర్చించారు.ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ, జిల్లాలో ఎస్సీ, ఎస్టీ వర్గాల సంక్షేమం, అభివృద్ధి, రాజ్యాంగ బద్ధ హక్కుల పరిరక్షణకు అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలని స్పష్టం చేశారు. ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు ముఖ్యంగా మారుమూల గ్రామాలు, గిరిజన ప్రాంతాల్లోని అర్హులందరికీ చేరేలా అధికారులు క్షేత్రస్థాయిలో పని చేయాలని సూచించారు. ప్రజల వద్దకే వెళ్లి సమస్య లు తెలుసుకుని అక్కడి క క్కడే పరిష్కరించే విధంగా సేవలు అందించాలని పేర్కొన్నారు.అట్రాసిటీ కేసుల్లో బాధితులకు చట్టప్రకారం అందాల్సిన పరిహారం, పునరావాసం, ఇతర సౌకర్యాలు స కాలంలో అందేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పెండింగ్ కేసులను ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి త్వరితగతిన పరిష్కరించాలని సూచించారు. ఎస్సీ, ఎస్టీ ఉద్యో గుల పదోన్నతులు, సర్వీస్ అంశాల్లో ప్రభుత్వ నిబంధన లను ఖచ్చితంగా అమలు చేయాలని, రోస్టర్ విధానాన్ని పారదర్శకంగా అమలు చేయాలని ఆదేశించారు. ప్రతి నెల చివరి వారంలోని ర్వహించే సివిల్ రైట్స్ డే సమావేశాలను తప్పని సరిగా నిర్వహించి, ప్రజల ఫిర్యాదులను నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని సూచించారు.ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న ఎస్సీ, ఎస్టీ గురుకుల విద్యాసంస్థలను జిల్లా అధికారులు తరచూ తనిఖీ చేయాలని, విద్యార్థులకు నాణ్యమైన విద్య, పౌష్టికాహారం, వసతి, పారిశుధ్యం, భద్రత, వైద్య సేవలు అందుతున్నాయో నిరంతరం పరిశీలించాలని ఆదేశిం చారు. లోపాలు గుర్తిస్తే వెంటనే సరిద్దాలని సూచించారు. ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్ ని ధులను ఆయా వర్గాల అవసరాలున్న ప్రాంతాల్లోనే విని యోగించాలని, మంజూరైన గ్రామ పంచాయతీ, విలేజ్ ఆర్గనైజేషన్ (వీఓ), అంగన్ వాడీ భవనాల నిర్మాణాలను వేగంగా పూర్తి చేయాల ని పేర్కొన్నారు.ఎస్సీ, ఎస్టీల అభివృద్ధికి సంబంధించిన నిధులు ఎక్కడైనా పెండింగ్‌లో ఉంటే ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి విడుదలయ్యేలా కృషి చేస్తానని చైర్మన్ హామీ ఇచ్చారు. జిల్లా కలె క్టర్ రాజర్షిషా మాట్లాడు తూ జిల్లాలో ఎస్సీ, ఎస్టీలకు ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు సమర్థ వంతంగా అమల వుతున్నాయని తెలిపారు. ప్రభుత్వ విద్యాసంస్థల్లో కామన్ మెనూ అమలు, ఉపకార వేత నాలు, అంబేద్కర్ ఓవర్సీస్ విద్యా పథకం, కులాంతర వివాహాల ఆర్థిక సహాయం, ఇందిరమ్మ ఇండ్లు, ఉపాధి హామీ పథకం ద్వారా ఎస్సీ, ఎస్టీ కూలీలకు అధిక పని దినాలు కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. అట్రాసిటీ కేసుల దర్యాప్తు వేగంగా కొనసాగు తోందని వెల్లడించారు. కమి షన్ సభ్యులు మాట్లాడు తూ క్షేత్రస్థాయిలో ప్రతి ఎస్సీ, ఎస్టీ కుటుంబానికి ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు అందేలా అధికారులు మరింత చొరవ చూపాలని సూచించారు. మున్సిపాలిటీల్లో పనిచేస్తున్న ఎస్సీ, ఎస్టీ పారి శుద్ధ్య కార్మికుల సంక్షేమంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. అనంతరం కమి షన్ చైర్మన్, సభ్యులను జిల్లా కలెక్టర్ శాలువాలతో స త్కరించారు. ఈ సమావే శంలో కమిషన్ సభ్యులు కు స్రం నీలాదేవి, రాంబాబు నాయక్, ప్రవీణ్, లక్ష్మీనారా యణ, జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్, ఐటిడిఏ పీవో మంద మకరందు, ఏఎస్పీ సాయి రుత్విక్ కొట్టే, అదనపు కలెక్టర్లు ఆర్.ఎస్. చిత్రూ, రాజేశ్వర్, డీఆర్‌ఓ స్రవంతి, ఆదిలాబాద్, ఉట్నూర్ ఆర్డీఓలు జగదీశ్వర్ రావ్, మోహన్ సింగ్, డీఎస్పీ జీవన్ రెడ్డి, జిల్లా అధికారులు, వివిధ సంఘాల ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## లంచం తీసుకుంటూ దొరికిన అవినీతి అధికారులు



**సోనాల, జూలై 16 ( ప్రజాజ్యోతి ):**సోనాల గ్రామానికి చెందిన చౌహాన్ విక్రమ్ సింగ్ అనే వ్యక్తి కొత్తగా విమల పౌల్ట్రీ ఫామ్ ను ఏర్పాటు చేయాలని నిర్ణయించుకున్నాడు. ఇందుకు సంబంధించి ఇరిగేషన్ శాఖ నుంచి ఎన్‌ఓసీ తప్పనిసరి కావడంతో కార్యాలయం లో దరఖాస్తు చేసుకున్నాడు. అయితే, ఈ ఎన్‌ఓసీ మంజూరు చేయడానికి నీటి పారుదల శాఖ ఈఈ రాథోడ్ విట్టల్, ఏఈ రమేష్‌లు భారీగా లంచం డిమాండ్ చేశారు. దీంతో బాధితుడు విక్రమ్ సింగ్ అవినీతి నిరోధక శాఖ అధికారులను ఆశ్రయించాడు. ఫిర్యాదు అందుకున్న ఏసీబీ అధికారులు పక్కా ప్రణాళికతో వల పన్నారు. ఇరిగేషన్ శాఖ కార్యాలయంలో బాధితుడు చౌహాన్ విక్రమ్ సింగ్ నుంచి రూ. 60,000 లంచం తీసుకుంటుండగా అధికారులు దాడి చేసి, ఈఈ రాథోడ్ విట్టల్, ఏఈ రమేష్‌లను రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. ప్రస్తుతం కేసు నమోదు చేసుకున్న అధికారులు దర్యాప్తు కొనసాగిస్తున్నారు.

## సీసీ కెమెరాలతో హిట్ అండ్ రన్ కేసు ఛేదన

### హోంగార్డు మృతి కేసులో ఆర్టీసీ బస్సు డ్రైవర్ గుర్తింపు




**జైపూర్, జూలై 16:** ప్రజా జ్యోతి సీసీ కెమెరాల దృశ్యాలు సాంకేతిక ఆధారాలతో హిట్ అండ్ రన్ కేసును జైపూర్ పోలీసులు ఛేదించారు. రామగుండం పోలీస్ కమిషనరేట్‌లో హోంగార్డుగా విధులు నిర్వహిస్తున్న లక్ష్మణ్ మృతి కేసులో ప్రమాదానికి కారణమైన ఆర్టీసీ బస్సు, దాని డ్రైవర్‌ను పోలీసులు గుర్తించారు.జూలై 9న రాత్రి విధులు ముగించుకుని ఇంటికి వెళ్తున్న లక్ష్మణ్ నజీర్‌పల్లి పైవంతెన వద్ద రోడ్డు దాటుతుండగా గుర్తుతెలియని వాహనం ఢీకొట్టింది.ఈ ప్రమాదంలో ఆయన తలకు తీవ్ర గాయాలు కావడంతో చికిత్స పొందుతూ మరుసటి రోజు రాత్రి మృతి చెందారు. దీంతో జైపూర్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.సీఐ నవీన్ కుమార్ పర్యవేక్షణలో ఎస్సై భూమేష్ ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేసి పరిసర ప్రాంతాల సీసీ కెమెరా దృశ్యాలు, సాంకేతిక ఆధారాలు, స్థానిక సమాచారాన్ని క్షుణ్ణంగా పరిశీలించారు. దర్యాప్తులో ప్రమాదానికి కారణమైన వాహనం ఆసిఫాబాద్ ఆర్టీసీ డిపోకు చెందిన (టి ఎస్ 20 జెడ్ 0012) నంబర్ గల ఆర్టీసీ బస్సుగా తేలింది. ప్రమాద సమయంలో బస్సు ఆసిఫాబాద్ నుంచి గోదావరిఖని వైపు వెళ్తున్నట్లు గుర్తించారు. బస్సు డ్రైవర్ బెజ్జూర్‌కు చెందిన జంగిటి రాజేశంగా గుర్తించి విచారించగా, ప్రమాదానికి తానే కారణమని ఒప్పుకున్నట్లు దర్యాప్తులో వెల్లడైందని జైపూర్ ఎస్సై భూమేష్ ఒక ప్రకటనలో తెలిపారు.ఈ కేసును అత్యంత వేగంగా ఛేదించిన దర్యాప్తు బృందాన్ని ఉన్నతాధికారులు అభినందించారు

## మాజీ సర్పంచుల పెండింగ్ బిల్లులు విడుదల చేయాలని కలెక్టర్ కు వినతి

### -- లైవ్ జిల్లా అధ్యక్షుడు మహేందర్ జాదవ్



**నేరడిగొండ, జూలై 16 (ప్రజా జ్యోతి):** గ్రామ పంచాయతీల అభివృద్ధి కోసం గతంలో నిర్మించిన భవన నిర్మాణాల పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేసి, మాజీ సర్పంచులను ఆదుకోవాలని 'లైవ్' జిల్లా అధ్యక్షుడు మహేందర్ జాదవ్ కోరారు. గురువారం నాడు ఆయన వీటీడీఏ చైర్మన్లు, మాజీ సర్పంచులతో కలిసి జిల్లా కలెక్టర్ రాజార్షి షాను మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్‌ను శాలువాతో ఘనంగా సన్మానించారు. అనంతరం మాజీ సర్పంచులు ఎదుర్కొంటున్న పెండింగ్ సమస్యలపై కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా మహేందర్ జాదవ్ మాట్లాడుతూ... గతంలో సొంత నిధులు, అప్పులు తెచ్చి మరీ గ్రామాల్లో పంచాయతీ భవనాలను నిర్మించారని గుర్తుచేశారు. కానీ, వాటికి సంబంధించిన బిల్లులు సుదీర్ఘ కాలంగా పెండింగ్‌లో ఉండటంతో మాజీ సర్పంచులు అప్పులపాలై, వడ్డీలు కట్టలేక అత్యంత దయనీయ స్థితిలో బతుకు వెళ్లదీస్తున్నారని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు.సర్పంచుల ఆర్థిక ఇబ్బందులను మానవతా దృక్పథంతో పరిశీలించి, పెండింగ్ బిల్లులను త్వరితగతిన మంజూరయ్యేలా చూడాలని కోరారు. దీనిపై జిల్లా కలెక్టర్ సానుకూలంగా స్పందిస్తూ... ఈ సమస్యల పరిష్కారానికి తగిన చొరవ చూపుతామని హామీ ఇచ్చినట్లు మహేందర్ జాదవ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు మాజీ సర్పంచులు, వీటీడీఏ ప్రతినిధులు పాల్గొన్నారు.

## ప్రతి రైతు 'ఫార్మర్ రిజిస్ట్రేషన్' చేసుకోవాలి

: ఏఈఓ ప్రవంతి

-- వర్షాలు పడిన తర్వాతే పంటలకు ఎరువులు వేయాలి



**నేరడిగొండ, జూలై 16 (ప్రజా జ్యోతి):**మండలంలోని కుమారి గ్రామంలో గురువారం పిఏసిఎస్ కార్యాలయంలో రైతులతో వ్యవసాయ విస్తరణ అధికారి (ఏఈఓ) ప్రవంతి ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులను ఉద్దేశించి ఆమె మాట్లాడుతూ.. వ్యవసాయ పథకాల లబ్ధి కోసం ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేసుకోవాలని సూచించారు.

**రిజిస్ట్రేషన్ చేసుకోకుంటే పథకాలు కట్!**

కుమారి గ్రామంలో ఇప్పటివరకు 80 శాతం మంది రైతులు మాత్రమే ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేసుకున్నారని, మిగతా 20 శాతం మంది వెంటనే పూర్తి చేసుకోవాలని ఏఈఓ తెలిపారు. రిజిస్ట్రేషన్ చేసుకోకపోవడం వల్లే చాలామంది రైతులు 'రైతుబంధు', 'పీఎం కిసాన్' (సహాయనిధి) వంటి ప్రభుత్వ పథకాలను అందుకోలేక పోతున్నారని స్పష్టం చేశారు. అర్హులైన ప్రతి రైతు తమ భూమి వివరాలతో వెంటనే వ్యవసాయ అధికారులను సంప్రదించి రిజిస్ట్రేషన్ ప్రక్రియను పూర్తి చేసుకోవాలని కోరారు.

**వర్షాలు పడ్డాకే ఎరువులు వేయాలి**

ప్రస్తుతం 'ఎల్ నినో' ప్రభావం వల్ల వర్షాలు సకాలంలో కురవని పరిస్థితి నెలకొందని ఏఈఓ ప్రవంతి పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో రైతులు తొందరపడి పొడి నేలల్లో పంటలకు ఎరువులు వేయవద్దని హితవు పలికారు. వర్షాలు సమృద్ధిగా పడి, భూమిలో తగినంత తేమ ఉన్నప్పుడు మాత్రమే ఎరువులు వేస్తే మొక్కలకు బలం చేకూరుతుందని, లేదంటే పెట్టుబడి వృథా అయ్యే ప్రమాదం ఉందని రైతులకు అవగాహన కల్పించారు. ఈ సమావేశంలో ఉప సర్పంచ్ ఆడేపు రవి, గ్రామానికి చెందిన పలువురు రైతులు, బి శ్రీనివాస్,చిన్న మల్లేష్, వి రవి, బి విలాస్, వి ఎన్ రాజు, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ దేవతలకు పూజలు





**బోథ్, జూలై 16 (ప్రజా జ్యోతి)** వర్షాభావ పరిస్థితుల్లో రైతులు గ్రామదేవతలకు అభిషేకాలు నిర్వహించారు. బోథ్ పట్టణంలో రైతులంతా కలిసి,ఊరేగింపుగా వెళ్లి గ్రామదేవతలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా నీటితో అభిషేకాలు నిర్వహించారు. వర్షాలు సమృద్ధిగా పడాలని, పంటలు బాగా పండాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో బోథ్ పట్టణ గ్రామాభివృద్ధి అధ్యక్షుడు అల్లకొండ పోతన్న, నాయకులు కట్ట భూమేష్, కుర్మె మహేందర్, గొర్ల రాజు యాదవ్, ఎస్కే యాసిన్, సాయినాథ్ గౌడ్, రమాకాంత్ మల్లెపూల శివారెడ్డి, కదం వినయ్, తిరుపతి రెడ్డి, దాసు, విలాస్ రెడ్డి, వాసు రెడ్డి తో పాటు నాయకులు, యువకులు, రైతులు పాల్గొన్నారు.

# ఆపదలో ఆదుకునేందుకే 'ఆపద మిత్ర'



జిల్లా కలెక్టర్ రాజర్షిషా





**ఆదిలాబాద్ బ్యూరో, జూలై 16, (ప్రజా జ్యోతి)**జిల్లాలో విపత్తుల సమయం లో అత్యవసర సహాయక చర్యలు అందించేందుకు సంసిద్ధంగా ఉండాలని జిల్లా కలెక్టర్ రాజర్షిషా అన్నారు. గురువారం స్థానిక టిటిడిసిలో కేంద్రహోం వ్యవహారాల మంత్రిత్వ శాఖ, జాతీయ వి పత్తు నిర్వహణ సంస్థ సం యుక్తంగా చేపట్టిన మూడు రోజుల 'ఆపద మిత్ర' ఓరి యంటేషన్ శిక్షణా ముగిం పు శిబిరానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రదర్శ నలను వీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ రాజర్షి షా మాట్లాడుతూ సుమారు 40 మంది విద్యార్థిని, విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా పాల్గొని నూతన నైపుణ్యాలను నేర్చుకున్నారని తెలిపారు. వరదలు, అగ్నిప్రమాదాలు, భూకంపాలు వంటి ప్రకృతి వైపరీత్యాలు లేదా మానవ తప్పిదాల వల్ల ప్రమాదాలు సంభవించినప్పుడు తక్షణమే స్పందించి రెస్క్యూ ఆప రేషన్లు చేపట్టడానికి ఈ శిక్షణ ఎంతగానో దోహద పడుతుందని వివరించారు. ఇలాంటి అత్యవసర సహాయక చర్యల కోసం కేంద్ర హోం మంత్రిత్వ శాఖ, ఎన్డిఎంఏ, అలాగే తెలంగాణ ప్రభుత్వ రెవెన్యూ శాఖల నుంచి అవసరమైన అత్యాధునిక పరి కరాలు, మౌలిక వసతులు జిల్లాకు అందుబాటులో ఉన్నాయని వెల్లడించారు. ఈ శిక్షణ ద్వారా నేర్చుకున్న విపత్తు నిర్వహణ అంశాలు విద్యార్థుల భవిష్యత్తుకు, వారి కెరీర్ కు ఎంతో ఉపయోగ పడతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ ముగింపు కార్యక్రమంలో జిల్లా అగ్నిమాపక అధికారి సురేష్ కుమార్ స్టేషన్ అగ్నిమాపక అధికారి జైత్రం, గ్రామీణాభి వృద్ధి శాఖ సిబ్బంది వర్మ, అగ్నిమాపక శాఖ అధికారులు, సాంకేతిక సిబ్బంది, శిక్ష కులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచ పాముల దినోత్సవ అవగాహన సదస్సు








**సారంగాపూర్, జూలై 16,ప్రజా జ్యోతి** మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అటవీ శాఖ ఆధ్వర్యంలో "ప్రపంచ పాముల దినోత్సవం" అవగాహన కార్యక్రమం నిర్వహించనైనది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మహమ్మద్ నజీర్ ఖాన్, ఉప అటవీ క్షేత్ర అధికారి (డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ ), మాట్లాడుతూ పర్యావరణ సమతుల్యతను కాపాడడంలో పాముల పాత్ర ఎంతో కీలకమని తెలిపారు. పాములు ఎలుకలు వంటి పంటలకు హాని చేసే జీవులను నియంత్రించడం ద్వారా రైతులకు ఎంతో మేలు చేస్తాయని, అందువల్ల వాటిని సంరక్షించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. అంతేకాకుండా, అన్ని పాములు విషసర్పాలు కావని, కొద్ది జాతులు మాత్రమే విషపూరిత మైనవని, మిగిలినవి విషరహిత పాములేనని వివరించారు. పాములపై ప్రజల్లో ఉన్న అపోహలు, భయాలు, సందేహాలను నివృత్తి చేస్తూ వాటిని చంపకుండా అటవీశాఖ లేదా శిక్షణ పొందిన స్నేక్ క్యాచర్లకు సమాచారం అందించాలని సూచించారు.ఈ సందర్భం గా స్నేక్ క్యాచర్ మరియు సామాజిక సేవకుడు షేర్ యాసిన్ పాల్గొని పాముల సంరక్షణలో తాను అందిస్తున్న సేవలను వివరిం చారు. అలాగే వివిధ రకాల పాములు, వాటి గుర్తింపు, పాములు కనిపించినపుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలు వంటి అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించివారి సందేహాలకు సమాధానాలు ఇచ్చారు. ఈ సందర్భంగా స్నేక్ క్యాచర్ షేర్ యాసిన్ గారిని అటవీ శాఖ ఆధ్వర్యంలో సన్మానం చేయనైనది వారు చేస్తున్నటువంటి సేవలు అభినందనీయమైనవి. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపాల్ శ్రీనివాస్, అధ్యాపకులు, విద్యార్థులు, అటవీశాఖ బీట్ అధికారులు, వెన్నెల సుజాత తదితరులు పాల్గొన్నారు.

# వాన దేవుడి కరుణ కోసం.. ఆంజనేయ స్వామికి 'జలాభిషేకం'!





**నేరడిగొండ, జూలై 16 (ప్రజాజ్యోతి):**సకాలంలో వర్షాలు కురిసి, పచ్చని పంటలతో గ్రామం సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షిస్తూ ఆదిలాబాద్ జిల్లా నేరడిగొండ మండలంలోని బోరిగాం గ్రామంలో ఆడపడుచులు వినూత్న పూజలు నిర్వహించారు. వర్షాభావ పరిస్థితులు తొలగిపోవాలని, కరువు కాటకాలు దరిచేరకుండా ఊరంతా చల్లగా ఉండాలని కోరుకుంటూ గ్రామ మహిళలంతా ఏకతాటిపైకి వచ్చి భక్తిశ్రద్ధలతో ప్రకృతి ఆరాధనలో పాల్గొన్నారు.

**కడవలతో కాలినడకన.. భక్తితో జలాభిషేకం!**

ఉదయాన్నే సాంప్రదాయ దుస్తులు ధరించి పూజా సామగ్రితో సిద్ధమైన మహిళలు, మంగళహారతులు పాడుతూ సమీపంలోని వాగు వద్దకు కాలినడకన చేరుకున్నారు. అక్కడ జలదేవతకు ప్రత్యేక పూజలు నిర్వహించి, బిందెల్లో పవిత్ర జలాలను నింపుకున్నారు. అనంతరం ఆ నీటి బిందెలను తలపై మోస్తూ, భక్తి పాటలు, కోలాటాల నడుమ ఊరేగింపుగా గ్రామంలోని శ్రీ హనుమాన్ దేవాలయానికి చేరుకున్నారు. ఆలయంలో కొలువై ఉన్న శ్రీ ఆంజనేయ స్వామి వారికి ఆ పవిత్ర జలంతో శాస్త్రోక్తంగా జలాభిషేకం చేశారు. ఆలయ ప్రాంగణంలోనే కట్టెల పొయ్యిల పై ప్రసాదాలు స్వామివారి అభిషేకం అనంతరం మహిళలంతా కలిసి ఆలయ ఆవరణలోనే సాంప్రదాయ పద్ధతిలో కట్టెల పొయ్యిలను ఏర్పాటు చేశారు. అక్కడే నైవేద్యాలను వండి, స్వామివారికి ఎంతో భక్తితో సమర్పించారు. అనంతరం గ్రామంలో వర్షాలు సమృద్ధిగా కురిసి, జలాశయాలన్నీ నిండిపోవాలని, వ్యవసాయ పనులు లాభసాటిగా సాగాలని ఆంజనేయ స్వామి వారికి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. సజీవంగా నిలిచిన పల్లె సంస్కృతి గ్రామాల్లో వర్షాల కోసం పూర్వం నుండి వస్తున్న ఇలాంటి సాంప్రదాయ పూజా పద్ధతులు నేటికీ కొనసాగడం మన సంస్కృతికి అద్దం పడుతోందని స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. గ్రామంలోని భిన్నత్వాన్ని పక్కనబెట్టి, లోకకల్యాణం కోసం ఆడపడుచులంతా ఒకే తాటిపైకి వచ్చి ఈ పూజలు చేయడం అందరినీ ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో బోరిగాం గ్రామానికి చెందిన మహిళలు, గ్రామ పెద్దలు, యువత అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# విద్యార్థుల యూడైస్ నమోదును సకాలంలో పూర్తి చేయాలి



ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు



**ఆదిలాబాద్ బ్యూరో, జూలై 16,( ప్రజా జ్యోతి)** విద్యార్థుల యూడైస్ నమోదును సకాలంలో పూర్తి చేయాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు ఆదేశించారు. గురువారం సాయంత్రం హైదరాబాద్‌లోని రాష్ట్ర సచివాలయం నుంచి రాష్ట్ర ప్ర భుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు విద్య, వ్యవసా యం, వైద్యారోగ్యం తదితర అంశాలపై అన్ని జిల్లాల కలె క్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి సమీక్షించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్ రాజర్షిషా కలెక్టరేట్ వీసి హాల్ నుంచి పాల్గొన్నారు.సమీక్షలో ప్రధాన కార్యదర్శి విద్యార్థుల యూ డైస్ నమోదును సకాలంలో పూర్తి చేయాలని, ప్రభుత్వ విద్యాసంస్థల్లో విద్యార్థుల సంఖ్యను పెంచేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సూచించారు. కేంద్రీకృత ఆహారశాలల ఏర్పాటును వే గవంతం చేయడంతో పాటు విద్యార్థులకు యూనిఫాంల పంపిణీని త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో తా గునీటి సమస్యలు తలెత్త కుండా ముందస్తు చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు.వ్యవసాయ రంగానికి సంబంధించి జిల్లాల వారీగా వ ర్షపాతం, పంటల సాగు, విత్తనాలు, ఎరువుల లభ్యత, రైతులకు అవసరమైన ఇన్ పుట్లు సకాలంలో అందేలా చూడాలని, పంటల మార్పిడి విధానాలతో పాటు ఆయిల్ పామ్, కూరగాయల సాగును ప్రోత్సహించాలని సూచించారు. ప్రాజెక్టుల్లో నీటి మట్టం పరిస్థితులను సమీక్షించారు.వైద్యారోగ్య రంగంలో కాలానుగుణ వ్యాధుల నివారణకు అప్రమత్తంగా ఉండాలని, పారిశుద్ధ్య కార్యక్రమాలను నిరంతరం కొనసాగించాలని, ప్రభుత్వ ఆసుపత్రుల్లో నా ణ్యమైన వైద్య సేవలు అందేలా చర్యలు తీసుకోవాలని ప్రధాన కార్యదర్శి ఆదేశించారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ రాజర్షిషా సంబంధిత శాఖల అధికారులతో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సూచనలకు అనుగుణంగా అన్ని అంశాల పై కార్యాచరణను మరింత వేగవంతం చేయాలని, యూడైస్ నమోదు, విద్యా ర్థుల చేరికలు, యూనిఫాంల పంపిణీ, వ్యవసాయ ఇ న్‌పుట్ల సరఫరా, తాగునీటి నిర్వాహణ, వైద్య, పారిశు ద్ధ్య సేవల అమలుపై నిరం తర పర్యవేక్షణ చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు రాజేశ్వర్, ఆర్.ఎస్. చిత్రు, ఐటీడీఏ పీవో మంద మకరందు, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరు లు పాల్గొన్నారు.

## సోనాల మండలంలో తెలంగాణ పబ్లిక్ స్కూల్ విషయంలో ఎమ్మెల్యే వైఖరి తెలపాలి

-మండల కాంగ్రెస్ కన్వీనర్ గాజుల పోతన్న.



**సోనాల, జూలై 16 ( ప్రజాజ్యోతి):** నూతనంగా ఏర్పాటైన సోనాల మండల కేంద్రంలో తెలంగాణ పబ్లిక్ స్కూల్ ఏర్పాటుకు ఎమ్మెల్యే అనిల్ జాదవ్ సహకరించాలని మండల కన్వీనర్ గాజుల పోతన్న కోరడం జరిగింది. ఈ సందర్భంగా కన్వీనర్ మాట్లాడుతూ...12 గ్రామ పంచాయతీలతో మరియు అత్యధికంగా ఆదివాసి వెనుకబడిన తరగతుల వారు ఈ మండలంలో అత్యధికంగా ఉన్నారని. ఈ ప్రాంత ప్రజలు వారి పిల్లల భవిష్యత్తు కోసం సుదూర ప్రాంతాలకు వెళ్లి పిల్లలను ప్రైవేటు పాఠశాలలో చదివించడం జరుగుతుందని. మరి సోనాల మండలంలో ఎలాంటి రెసిడెన్షియల్ స్కూల్ గాని ఏ ఇతర స్కూళ్ళు గాని. జూనియర్ కాలేజీ లేని మండలం ఏదైనా ఉన్నదంటే అది సోనాల మండలం మాత్రమేనని ఇట్టి విషయాలు తెలిసినా కానీ ఎమ్మెల్యే సోనాల మండలాన్ని మరిచిపోవడం తగదని. జిల్లా నుండి సోనాల ప్రతిపాదన లేకపోవడం విచారకరమని. ఇక్కడ తెలంగాణ పబ్లిక్ స్కూల్ కు కావలసిన స్థలం ఇవ్వడానికి సిద్ధంగా ఉన్న. సోనాల మండలం ప్రతిపాదనలు పంపకపోవడం ఇబ్బందికర విషయం. ఎమ్మెల్యే సోనాల మండల కేంద్రానికి తెలంగాణ పబ్లిక్ స్కూల్ ఏర్పాటుకు సహకరించాలని డిమాండ్ చేస్తున్నామని. ఇకనైనా మండల అభివృద్ధికి సహకరించాలని కోరుకుంటున్నామని తెలిపారు.

## ఎస్ఐఆర్ పనుల్లో జాప్యం వద్దు శ్యామ్ నాయక్

ఆశ్రమ పాఠశాల సందర్శించిన కాంగ్రెస్ ఇంచార్జి

విద్యార్థులతో ముచ్చటించిన శ్యామ్ నాయక్



**ఆసిఫాబాద్ జులై 16 ప్రజా జ్యోతి** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా వాంకిడి మండలంలో మండల ఇంచార్జి, ఆసిఫాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి అజ్మీరా శ్యామ్ నాయక్ గురువారం పర్యటించారు.బెండర, బాంబర, వాంకిడి మండల కేంద్రాల్లో బీఎల్ఏలు, బీఎల్వోలతో సమావేశమైన ఆయన ఎస్ఐఆర్ కార్యక్రమంలో భాగంగా ఎన్యూమరేషన్ ఆన్‌లైన్ ప్రక్రియను గడువులోపు పూర్తి చేయాలని ఆదేశించారు. ఎలాంటి జాప్యం చేయకుండా ప్రతి ఇంటిని సందర్శించి ఓటర్ల వివరాలను సక్రమంగా నమోదు చేయాలని సూచించారు.అనంతరం బాంబర ఆశ్రమ పాఠశాలను సందర్శించిన శ్యామ్ నాయక్ విద్యార్థులతో ముచ్చటించారు. ప్రతి ఒక్కరూ కష్టపడి చదివి ఉన్నతంగా ఎదగాలని ఆకాంక్షించారు.ఈ సందర్భంగా బాంబర సర్పంచ్ బెండరే కృష్ణాజి ఆధ్వర్యంలో శ్యామ్ నాయక్‌ను ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో వాంకిడి మండల కాంగ్రెస్ అధ్యక్షులు గుర్నూలే నారాయణ, యువజన అధ్యక్షులు ఉప్పుల క్రిష్ణ మాజీ ఎంపీపీ కొట్రంగే కిషన్, ఓబీసీ సెల్ అధ్యక్షులు జాబోరే గణేష్, ఉప సర్పంచ్ దీపక్ ముండే, నాయకులు ఎండి నిజాం, చునర్కర్ శివాజీ, ఝాడే ప్రభాకర్ తోపాటు బీఎల్ఏలు, బీఎల్వోలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ఎస్సీ, ఎస్టీ ప్రజలపై జరుగుతున్న దాడులను అరికట్టాలి సుంకే ప్రభాకర్ డిమాండ్



**సారంగాపూర్, జులై 16,(ప్రజా జ్యోతి** ఎస్సీ,ఎస్టీ తెలంగాణ రాష్ట్ర కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య ను మాదిగ హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ సుంకె ప్రభాకర్ మర్యాదపూర్వ కంగా కలిసి సన్మానించారు. ఈ సందర్భంగా నిర్మల్ జిల్లాలో ఎస్సీ,ఎస్టీ ప్రజల సమస్యలను, బెస్ట్ అవైలబల్ స్కూల్ విద్యార్థుల పెండింగ్ బిల్స్ గురించి, అట్రాసిటీ కేసుల గురించి, ఇందిరమ్మ ఇండ్ల గురించి, రాష్ట్రంలో ఎస్సీ ఎస్టీ వర్గ ప్రజలపై జరుగుతున్న దాడుల పరిస్థితుల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో నిర్మల్ జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్ర ఎస్పీ డా.,జానకి షర్మిల ,పోలీస్ అధికారులు, రెవిన్యూ అధికారులు, ఎస్సీ ఎస్టీ వివిధ ప్రజసంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

## జన గణన తోనే ప్రజా సంక్షేమానికి పునాది

**డేటా సేకరణలో ఖచ్చితత్వం పాటించాలి**

**జిల్లా కలెక్టర్ రాజర్షి షా**




**ఆదిలాబాద్ బ్యూరో, జూలై 16, (ప్రజా జ్యోతి )** దేశ అభివృద్ధి, ప్రజా సంక్షే మపథకాల సమర్థ వంతమైన రూపకల్పన కు జనగ ణన (సెన్సస్) అత్యంత కీలకమని జిల్లా కలెక్టర్ రాజర్షి షా అన్నారు. భారత జన గ ణన--2027 ప్రక్రియలో భా గంగా జిల్లా స్థాయి డిస్ట్రిక్ట్ సెన్సస్ హ్యాండ్‌బుక్ (డిసిఎ చ్ బి) తయారీ కోసం విలేజ్ డైరెక్టరీ,టౌన్ డైరెక్టరీ సమా చార సేకరణ, క్రోడీకరణపై క్షేత్రస్థాయి సిబ్బందికి నిర్వ హిస్తున్న ప్రత్యేక శిక్షణా కా ర్యక్రమాన్ని గురువారం స్థానిక టీటీడీసీలో కలెక్టర్ ప్రా రంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "జనగణన నుంచి జనకల్యాణం" అనే లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని ప్రతి ష్ఠాత్మకంగా చేపట్టిందన్నా రు. క్షేత్రస్థాయి లో సేకరించే ప్రతి సమాచారం ఖచ్చిత త్వంతో పారదర్శకంగా ఉండాలని అధికారులను ఆదే శించారు. గ్రామీణ, పట్టణ ప్రాంతాలకు సంబంధించిన సామాజిక, ఆర్థిక, మౌలిక వ సతుల వివరాలను నమోదు చేసే సమయంలో ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా అత్యంత జాగ్రత్తగా వ్యవహరించాలని సూచించా రు. అధికారులు అందించే సమాచారమే భవిష్యత్తు సంక్షేమ పథకాలు, అభివృద్ధి ప్రణాళికలకు ఆధారంగా నిలుస్తుందని చెప్పారు.ఈ నెల 13 నుంచి 27వ తేదీ వరకు పక్షం రోజుల పాటు శిక్షణా కార్యక్రమాలు కొనసాగుతాయని కలెక్టర్ తెలి పారు. శిక్షణకు హాజరైన క్షేత్రస్థాయి సిబ్బంది ప్రతి అంశాన్ని పూర్తిగా అవగాహన చేసుకుని, డేటా సేకరణలో ఎదురయ్యే సందేహాలను శిక్ష ణలోనే నివృత్తి చేసుకోవాలని సూచించారు. నిర్దేశిత గడువులోగా జనగణనకు సంబంధించిన ప్రాథమిక సమాచార సేకరణను పూర్తి చేసేందుకు అన్ని శాఖల అధికారులు పరస్పర సమన్వయం తో బాధ్యతాయుతంగా పని చేయాలని, ఈ ప్రక్రియలో ఆదిలాబాద్ జిల్లాను రాష్ట్రంలోనే ఆదర్శంగా నిలపాలని కలెక్టర్ పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సెన్సస్ శిక్షకులు కృష్ణయ్య, పర్యవేక్షకులు నలంద ప్రియా, క్షేత్రస్థాయి సిబ్బంది, తదితరులు పాల్గొ న్నారు.

# ఎస్సీ గురుకులాలలో పోస్టుల భర్తీకి ఆహ్వానం

**టి జి ఎస్ డబ్ల్యు ఆర్ ఐ ఈ ఎస్ సమన్వయకర్త కోటూరి రామ కళ్యాణి**



**లక్షెట్టిపేట్ జులై 16(ప్రజాజ్యోతి):** తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థచే నడుపబడుతున్న సాంఘిక సంక్షేమ గురుకులాలలో తాత్కాలిక అధ్యాపకులు, ఉపాధ్యాయుల భర్తీకి చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలంగాణ సాంఘిక సంక్షేమ రెసిడెన్షియల్ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ / టి జి ఎస్ డబ్ల్యు ఆర్ ఐ ఈ ఎస్ సమన్వయకర్త కోటూరి రామ కళ్యాణి ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని 9 సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలు, జూనియర్ కళాశాలలో ఆంగ్ల మాధ్యమంలో బోధన చేసేందుకు తాత్కాలిక బోధనా సిబ్బంది ఎంపిక కొరకు అర్హత కలిగిన అభ్యర్థుల నుండి దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని తెలిపారు. సైన్స్, ఆర్ట్స్ కళాశాలలో అందుబాటులో ఉన్న ఖాళీల మేరకు తాత్కాలిక పద్ధతిన జూనియర్ లెక్చరర్ / పి జి టి/ టి జి టి/ స్పెషల్ టీచర్ల కొరకు ఈనెల 23వ తేదీ సాయంత్రం 4 గంటలలోగా లక్షెట్టిపేట మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల పాఠశాల/కళాశాలలో కార్యాలయ పని వేళలలో అభ్యర్థుల నుండి దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని తెలిపారు. 25వ తేదీన జూనియర్ లెక్చరర్, పి జి టి క్యాడర్ ఖాళీలకు, 27వ తేదీన టి జి టి, స్పెషల్ టీచర్ క్యాడర్ 2 రోజులపాటు ఉదయం 9 నుండి తరగతి బోధన పరిశీలన నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. జూనియర్ లెక్చరర్, పి జి టి పోస్టులకు యు జి సి గుర్తింపు పొందిన విశ్వవిద్యాలయం నుండి కనీసం 50 శాతం మార్కులతో సంబంధిత సబ్జెక్టులో పి.జి. డిగ్రీ తో పాటు బి.ఈడి. అర్హత, టి జి టి పోస్ట్ కు యు జి సి గుర్తింపు పొందిన విశ్వవిద్యాలయం నుండి బి.ఎస్ సి./బి. ఎ./ బి. కాం. డిగ్రీ కనీసం 50 శాతం మార్కులతో పాటు బి. ఈడి. అర్హత కలిగి ఉండాలని తెలిపారు. అభ్యర్థులు నిర్దేశిత తేదీలలో తమ పూర్తి బయోడేటా తో పాటు ధృవపత్రాల పరిశీలన కొరకు తమ విద్యార్హతలను తెలిపే ఒరిజినల్ ధ్రువపత్రాలు, ఒక జత నకలు ప్రతులను తీసుకొని లక్షెట్టిపేట మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల కళాశాలలో సకాలంలో హాజరుకావాలని తెలిపారు. బాలికల విద్యాలయాలలో పనిచేయడానికి మహిళ అభ్యర్థులు మాత్రమే అర్హులని, ప్రకటించబడిన ఖాళీలలో ఎంపిక కమిటీ నిర్ణయానికి లోబడి మార్పులు ఉండవచ్చుని తెలిపారు. జిల్లాలో 40 పోస్టులు ఖాళీగా ఉన్నాయని, పురుషులకు జూనియర్స్ లెక్చరర్ విభాగంలో ఫిజిక్స్, కెమిస్ట్రీ, బాటని, జువాలజీ, సివిక్స్ సబ్జెక్టులలో ఒక్కొక్క పోస్టు, పి.జి.టి. విభాగంలో మ్యాథమెటిక్స్, బయోసైన్స్, సోషల్ స్టడీస్ లో ఒక్కొక్క పోస్టు, ఇంగ్లీష్ లో 2 పోస్టులు, టి.జి.టి. విభాగంలో బయో సైన్స్ ఒక్క పోస్టు, పార్ట్ టైం హిందీ లో 4 పోస్టులు, ఆర్ట్ టీచర్ 2 పోస్టులు, లైబ్రరీ ఒక పోస్టు ఉన్నాయని తెలిపారు. మహిళలకు జూనియర్ లెక్చరర్ విభాగంలో ఇంగ్లీష్, కెమిస్ట్రీ, సివిక్స్ సబ్జెక్టులలో ఒక్కొక్క పోస్టు, మ్యాథమెటిక్స్ సబ్జెక్టులో 2 పోస్టులు, పి.జి.టి. విభాగంలో ఇంగ్లీష్, మ్యాథమెటిక్స్, ఫిజికల్ సైన్స్, బయోలాజికల్ సైన్స్, సోషల్ స్టడీస్ సబ్జెక్టులలో ఒక్కొక్క పోస్టు, టి.జి.టి. విభాగంలో మ్యాథమెటిక్స్, బయోలాజికల్ సైన్స్, సోషల్ స్టడీ లలో ఒక్కొక్క పోస్టు, హిందీ పార్ట్ టైం 4 పోస్టులు, పి.ఈ.టి./ పి.డి. 2 పోస్టులు, మ్యూజిక్ టీచర్, క్రాఫ్ట్ టీచర్, లైబ్రరీయన్, స్టాఫ్ నర్స్ లలో ఒక్కొక్క పోస్టు ఉన్నాయని తెలిపారు. జూన్ 27, 2026 నాడు లక్షెట్టిపేటలో నిర్వహించిన పార్ట్ టైం టీచర్స్ ఎంపిక డెమోకు హాజరైన వారు కూడా దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు.

తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థచే నడుపబడుతున్న సాంఘిక సంక్షేమ గురుకులాలలో తాత్కాలిక అధ్యాపకులు, ఉపాధ్యాయుల భర్తీకి చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలంగాణ సాంఘిక సంక్షేమ రెసిడెన్షియల్ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ / టి జి ఎస్ డబ్ల్యు ఆర్ ఐ ఈ ఎస్ సమన్వయకర్త కోటూరి రామ కళ్యాణి ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని 9 సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలు, జూనియర్ కళాశాలలో ఆంగ్ల మాధ్యమంలో బోధన చేసేందుకు తాత్కాలిక బోధనా సిబ్బంది ఎంపిక కొరకు అర్హత కలిగిన అభ్యర్థుల నుండి దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని తెలిపారు. సైన్స్, ఆర్ట్స్ కళాశాలలో అందుబాటులో ఉన్న ఖాళీల మేరకు తాత్కాలిక పద్ధతిన జూనియర్ లెక్చరర్ / పి జి టి/ టి జి టి/ స్పెషల్ టీచర్ల కొరకు ఈనెల 23వ తేదీ సాయంత్రం 4 గంటలలోగా లక్షెట్టిపేట మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల పాఠశాల/కళాశాలలో కార్యాలయ పని వేళలలో అభ్యర్థుల నుండి దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని తెలిపారు. 25వ తేదీన జూనియర్ లెక్చరర్, పి జి టి క్యాడర్ ఖాళీలకు, 27వ తేదీన టి జి టి, స్పెషల్ టీచర్ క్యాడర్ 2 రోజులపాటు ఉదయం 9 నుండి తరగతి బోధన పరిశీలన నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. జూనియర్ లెక్చరర్, పి జి టి పోస్టులకు యు జి సి గుర్తింపు పొందిన విశ్వవిద్యాలయం నుండి కనీసం 50 శాతం మార్కులతో సంబంధిత సబ్జెక్టులో పి.జి. డిగ్రీ తో పాటు బి.ఈడి. అర్హత, టి జి టి పోస్ట్ కు యు జి సి గుర్తింపు పొందిన విశ్వవిద్యాలయం నుండి బి.ఎస్ సి./బి. ఎ./ బి. కాం. డిగ్రీ కనీసం 50 శాతం మార్కులతో పాటు బి. ఈడి. అర్హత కలిగి ఉండాలని తెలిపారు. అభ్యర్థులు నిర్దేశిత తేదీలలో తమ పూర్తి బయోడేటా తో పాటు ధృవపత్రాల పరిశీలన కొరకు తమ విద్యార్హతలను తెలిపే ఒరిజినల్ ధ్రువపత్రాలు, ఒక జత నకలు ప్రతులను తీసుకొని లక్షెట్టిపేట మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల కళాశాలలో సకాలంలో హాజరుకావాలని తెలిపారు. బాలికల విద్యాలయాలలో పనిచేయడానికి మహిళ అభ్యర్థులు మాత్రమే అర్హులని, ప్రకటించబడిన ఖాళీలలో ఎంపిక కమిటీ నిర్ణయానికి లోబడి మార్పులు ఉండవచ్చుని తెలిపారు. జిల్లాలో 40 పోస్టులు ఖాళీగా ఉన్నాయని, పురుషులకు జూనియర్స్ లెక్చరర్ విభాగంలో ఫిజిక్స్, కెమిస్ట్రీ, బాటని, జువాలజీ, సివిక్స్ సబ్జెక్టులలో ఒక్కొక్క పోస్టు, పి.జి.టి. విభాగంలో మ్యాథమెటిక్స్, బయోసైన్స్, సోషల్ స్టడీస్ లో ఒక్కొక్క పోస్టు, ఇంగ్లీష్ లో 2 పోస్టులు, టి.జి.టి. విభాగంలో బయో సైన్స్ ఒక్క పోస్టు, పార్ట్ టైం హిందీ లో 4 పోస్టులు, ఆర్ట్ టీచర్ 2 పోస్టులు, లైబ్రరీ ఒక పోస్టు ఉన్నాయని తెలిపారు. మహిళలకు జూనియర్ లెక్చరర్ విభాగంలో ఇంగ్లీష్, కెమిస్ట్రీ, సివిక్స్ సబ్జెక్టులలో ఒక్కొక్క పోస్టు, మ్యాథమెటిక్స్ సబ్జెక్టులో 2 పోస్టులు, పి.జి.టి. విభాగంలో ఇంగ్లీష్, మ్యాథమెటిక్స్, ఫిజికల్ సైన్స్, బయోలాజికల్ సైన్స్, సోషల్ స్టడీస్ సబ్జెక్టులలో ఒక్కొక్క పోస్టు, టి.జి.టి. విభాగంలో మ్యాథమెటిక్స్, బయోలాజికల్ సైన్స్, సోషల్ స్టడీ లలో ఒక్కొక్క పోస్టు, హిందీ పార్ట్ టైం 4 పోస్టులు, పి.ఈ.టి./ పి.డి. 2 పోస్టులు, మ్యూజిక్ టీచర్, క్రాఫ్ట్ టీచర్, లైబ్రరీయన్, స్టాఫ్ నర్స్ లలో ఒక్కొక్క పోస్టు ఉన్నాయని తెలిపారు. జూన్ 27, 2026 నాడు లక్షెట్టిపేటలో నిర్వహించిన పార్ట్ టైం టీచర్స్ ఎంపిక డెమోకు హాజరైన వారు కూడా దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు.

## సర్ ప్రక్రియను వేగవంతం చేయాలి: అధికారులకు శ్యాం నాయక్ సూచన



**ఆసిఫాబాద్ జూలై 16 ప్రజా జ్యోతి** ఆసిఫాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జ్ శ్యాం నాయక్ గురువారం వాంకిడి మండల తహసీల్దార్ కార్యాలయాన్ని సందర్శించి ప్రత్యేక ఓటరు జాబితా సవరణ (సర్ ) ప్రక్రియను సమీక్షించారు. ఈ సందర్భంగా సర్ ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేసి, ప్రతి అర్హ ఓటరికి అవకాశం కల్పించేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.అధికారులు సర్ ప్రక్రియ పురోగతిని శ్యాం నాయక్‌కు వివరించారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగ కుండా, నిర్ణీత గడువులోగా ప్రక్రియను పూర్తి చేయాలని ఆయన అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో తహసీల్దార్, నాయబ్ తహసీల్దార్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గురుబల నారాయణ, వాంకిడి ఉపసర్పంచ్ దీపక్ ముండే, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఉప్పుల కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్ అండ్ బి ఈఈ గా రమేష్ బాధ్యతలు స్వీకరణ



**ఆదిలాబాద్ బ్యూరో, జూలై 16, (ప్రజా జ్యోతి)** రోడ్లు, భవనాల శాఖ ఈఈ గా రమేష్ గురువారం బా ధ్యతలు స్వీకరించిన సంద ర్భంగా జిల్లా కలెక్టర్ రాజర్షి షా ను క్యాంపు కార్యాల యంలో మర్యాద పూర్వకం గా కలుసుకొని పూల బొకే ను అందజేశారు. ఈ కార్య క్రమంలో స్థానిక సంస్థల అ దనపు కలెక్టర్ రాజేశ్వర్, రో డ్లు భవనాలు శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## నిజాయితీని చాటుకున్న వార్డు మెంబర్ రాజేశ్వర్



**నేరడిగొండ, జూలై 16 (ప్రజాజ్యోతి):** నేరడిగొండ మండ ల కేంద్రంలోని వార్డు మెంబర్ చిప్ప రి రాజేశ్వర్ మాన వత్వాన్ని, నిజాయితీ ని చాటుకున్నారు. గ్రామానికి చెందిన విజయ్ అనే వ్యక్తి రూ. 15,000 విలువైన తన మొబైల్ ఫోన్‌ను ఎక్కడో పోగొట్టుకున్నాడు. కాగా, ఆ ఫోన్ వార్డు మెంబర్ చిప్పరి రాజేశ్వర్‌కు దొరికింది.ఆ ఫోన్‌కు వచ్చిన కాల్స్ ఆధారంగా రాజేశ్వర్ స్పందించి, అది విజయ్‌దేనని నిర్ధారించుకున్నారు. అనంతరం ఆ ఫోన్‌ను సురక్షితంగా విజయ్ కు తిరిగి అప్పగించి తన ఉదారతను చాటుకున్నారు. పోగొట్టు కున్న ఫోన్ తిరిగి దక్కడంతో బాధితుడు విజయ్ ఆనందం వ్యక్తం చేస్తూ, వార్డు మెంబర్ చిప్పరి రాజేశ్వర్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. రాజేశ్వర్ చూపిన ఈ నిజాయితీని స్థానికులు ఎంతగానో అభినందిస్తున్నారు.

## అంకుషాపూర్‌లో ప్రత్యేక ఓటరు సవరణ సర్వే విజయవంతం




**ఆసిఫాబాద్, జూలై 16 ప్రజా జ్యోతి** ఆసిఫాబాద్ మండలం లోని అంకుషాపూర్ గ్రామపంచాయతీ పరిధిలో ప్రత్యేక ఓటరు జాబితా సవరణ సర్వే దాదాపు పూర్తయింది. అలాగే మరణించిన ఓటర్ల ధృవీకరణ ప్రక్రియను కూడా విజయవంతంగా పూర్తి చేశారు. సర్వే నిర్వహణలో కృషి చేసిన బూత్ స్థాయి అధికారులు సుజాత, నర్సక్కలను శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్ర మంలో గ్రామపంచాయతీ కార్యదర్శి కవిత, బానోత్ బలరాం, బండి రవి, సంతోష్, రాజన్న, వార్డు సభ్యులు, తిరుపతి, గ్రామ పెద్దలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు. ఈ సంద ర్భంగా గ్రామ సర్పంచ్ టేకం గంగారం మాట్లాడుతూ, ప్రత్యేక ఓటరు జాబితా సవరణ కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో సహక రించిన అధికారులు, సిబ్బంది, రాజకీయ పార్టీల ప్రతినిధులు, గ్రామ ప్రజలందరికీ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో పాల్గొన్న వారందరూ ప్రజాస్వామ్య వ్యవస్థ బలో పేతానికి ఓటరు జాబితా సవరణ ఎంతో కీలకమని పేర్కొన్నారు.

## వసతి గృహాల్లో నాణ్యత లేని భోజనం.. విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో నిరసన

**కనీస వసతులు కల్పించాలి – కోట ఆనంద్ డిమాండ్**

**కలెక్టర్ వసతి గృహాలను సందర్శించాలి: విద్యార్థి సంఘం**




**ఆసిఫాబాద్ జూలై 16 ప్రజా జ్యోతి** జిల్లాలోని ఆశ్రమ పాఠశాలలు, గురుకులాలు, సంక్షేమ వసతి గృహాల్లో అధికారుల నిర్లక్ష్యం కొనసాగుతోంది. కనీస వసతులు లేక, నాణ్యత లేని భోజనం పెడుతున్నారని ఆరోపిస్తూ గురువారం ప్రగతిశీల విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలో పెద్దఎత్తున నిరసన చేపట్టారు. సంఘం రాష్ట్ర కార్యదర్శి కోట ఆనంద్ మాట్లాడుతూ ప్రభుత్వం ఇచ్చిన మెనూ ప్రకారం విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించడం లేదని మండిపడ్డారు. అధికారులు క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ చేయడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు.వసతి గృహాలు, గురుకులాల్లో తాగునీరు, మరుగుదొడ్లు వంటి కనీస వసతులు కూడా లేవని ఆయన విమర్శించారు. జిల్లా కలెక్టర్, ప్రజాప్రతినిధులు వెంటనే వసతి గృహాలను సందర్శించి సమస్య లు పరిష్కరించాలని డిమాండ్ చేశారు.ఇటీవల జిల్లా వ్యాప్తంగా వసతి గృహాల్లో చోటుచేసుకుంటున్న ఘటనలపై ప్రభుత్వం పూర్తిస్థాయి విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆశ్రమ పాఠశాలలు, ఎస్సీ, బీసీ వస తి గృహాల విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని నినాదాలు చేశారు.

## దళితులకు న్యాయం చేయాలి అంటే అట్రాసిటీ కేసులు పెడుతున్నారు దరువు భోజన్న




**సారంగాపూర్, జూలై 16,ప్రజా జ్యోతి** నిర్మల్ కలెక్టరేట్‌లో రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ ఛైర్మన్ బక్కి వెంకటయ్య జిల్లా అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఎస్సీ, ఎస్టీల సంక్షేమ పథకా లు ప్రతి అర్హుడికి చేరేలా చర్యలు తీసుకోవాలని, పెండింగ్‌లో ఉన్న అట్రాసిటీ కేసులను వేగంగా పరిష్కరించాలని దరువు భోజన్న కమిషన్ ని కోరారు. తక్షణమే సంబంధిత సమస్యలను పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. బాధితులకు సకా లంలో న్యాయం, పరిహారం అందేలా చూడాలని సూచించారు. ఈ కార్యక్రమం లో జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా, ఎస్పీ డా,,జానకి షర్మిలతో పాటు కమిషన్ సభ్యులు, జిల్లా అధికారులు సమావేశం లో పాల్గొన్నారు.

## బంబారాలో అండర్‌పాస్ ఏర్పాటు చేయాలని సీపీఐ డిమాండ్

**ప్రమాదాలు నివారించేందుకు వెంటనే అండర్‌పాస్ నిర్మించాలి**

**విద్యార్థుల భద్రతకు వెంటనే చర్యలు తీసుకోవాలి: బోయిరె ప్రకాష్**




**ఆసిఫాబాద్ , జూలై 16 ప్రజా జ్యోతి** కొమురంభీం ఆసిఫాబాద్ జిల్లా వాంకిడి మండలం లోని బంబారా గ్రామపంచాయతీ పరిధిలోని జాతీయ రహదారిపై విద్యార్థులు, గ్రామ ప్రజల భద్రత కోసం వెంటనే అండర్‌పాస్ లేదా కాలినడక వంతెన నిర్మించాలని భారత కమ్యూనిస్టు పార్టీ (సీపీఐ) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బోయిరె ప్రకాష్ ప్రభుత్వాన్ని, సంబంధిత అధికారులను డిమాండ్ చేశారు.బంబారా గ్రామంలోని పాఠశాలలో ఒకటో తరగతి నుంచి పదో తరగతి వరకు విద్యార్థులు చదువుతున్నారని, బాసర్ కోసర, గోండు కోసర, రాజీవ్ నగర్ ప్రాంతాల నుంచి వచ్చే విద్యార్థులు ప్రతిరోజూ జాతీయ రహదారిని దాటి పాఠశాలకు వెళ్లాల్సి వస్తోందన్నారు. రహదారి నిర్మాణం తర్వాత విద్యార్థులు, గ్రామ ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. జాతీయ రహదారి ఏర్పాటైనప్పటి నుంచి అనేక రోడ్డు ప్రమాదా లు జరిగి పలువురు ప్రాణాలు కోల్పోగా, మరికొందరు శాశ్వత వైకల్యానికి గురయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు. నాలుగేళ్లు గడిచినా ఇప్పటికీ బస్సు నిలయం ఏర్పాటు చేయకపోవడంతో ప్రయాణికులు ఎండ, వర్షంలో ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు.ఈ సమస్యలపై పలుమార్లు అధికారులకు వినతి పత్రాలు అందించినా స్పందన లేదని ఆరోపించిన ఆయన, ఆగస్టు 10లోపు అండర్‌పాస్, బస్సు నిలయం, వీధిదీపాల ఏర్పా టు వంటి సమస్యలను పరిష్కరించకపోతే గ్రామ ప్రజలతో కలిసి దశలవారీ ఆందోళనలు, ధర్నాలు, రాస్తారోకోలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ మండల సహాయ కార్యదర్శి కోధురుపాక మహేష్, యువజన సంఘం జిల్లా నాయ కులు వర్మోల్ రాకేష్, పిప్పిరి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# పంట సాగు, విద్య, త్రాగునీరు, ప్రజారోగ్యంపై ప్రభుత్వ ప్రత్యేక దృష్టి

**వర్షపాతం పరిస్థితులు, విత్తనాల లభ్యత ప్రధానాంశం**
**ప్రభుత్వ విద్యా సంస్థల్లో విద్యార్థుల నమోదు పెంచాలి**
**రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు**





రాష్ట్రంలో వర్షపాతం పరిస్థితులు, వ్యవసాయ సాగు, ప్రభుత్వ విద్యా సంస్థల్లో విద్యార్థుల నమోదు, త్రాగునీటి సరఫరా, సీజనల్ వ్యాధుల నియంత్రణ తదితర అంశాలపై రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు అన్ని జిల్లాల అధికారులకు కీలక ఆదేశాలు జారీ చేశారు. గురువారం హైదరాబాద్ నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, సంబంధిత శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఎల్‌నినో ప్రభావంతో రాష్ట్రంలో లోటు వర్షపాతం నమోదైన నేపథ్యంలో రైతులకు ప్రత్యామ్నాయ పంటలు, పంట మార్పిడి విధానాలపై అవగాహన కల్పించాలని సూచించారు వానాకాలం సాగుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయని, రైతులకు అవసరమైన నాణ్యమైన విత్తనాలు సమృద్ధిగా అందుబాటులో ఉన్నాయని తెలిపారు. జిల్లాల వారీగా విత్తనాల నిల్వలు, పంపిణీపై నిరంతర పర్యవేక్షణ కొనసాగించాలని ఆదేశించారు. రాష్ట్రంలో వానాకాలం--2026లో 138.49 లక్షల ఎకరాల్లో పంటల సాగు లక్ష్యంగా నిర్ణయించగా, అవసరమైన 19.68 లక్షల క్వింటాళ్ల విత్తనాలకు గాను 74.44 లక్షల క్వింటాళ్ల విత్తనాలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. రైతులకు ఎలాంటి కొరత తలెత్తకుండా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. నకిలీ విత్తనాల విక్రయాలపై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకుంటోందన్నారు. ఇప్పటివరకు 530.43 క్వింటాళ్ల నకిలీ విత్తనాలను స్వాధీనం చేసుకుని రూ.3.98 కోట్ల విలువైన విత్తనాలను సీజ్ చేయడంతో పాటు 73 మందిని అరెస్టు చేసి, 39 క్రిమినల్ కేసులు, రెండు పీడీ చట్టం కింద కేసులు నమోదు చేసినట్లు వెల్లడించారు. జిల్లా స్థాయి ప్రత్యేక తనిఖీ బృందాలు విత్తన విక్రయ కేంద్రాలు, ప్రాసెసింగ్ యూనిట్లు, అనుమానాస్పద ప్రాంతాల్లో విస్తృతంగా తనిఖీలు నిర్వహించాలని, సరిహద్దు ప్రాంతాల్లో నిఘా మరింత పెంచాలని ఆదేశించారు. రాష్ట్రం లో ప్రస్తుతం 5 జిల్లాల్లో సాధారణ, 27 జిల్లాల్లో లోటు, ఒక జిల్లాలో తీవ్ర లోటు వర్షపాతం నమోదైందని తెలిపారు. మండలాల వారీగా 36 మండలాల్లో అధిక, 142 మండలాల్లో సాధారణ, 358 మండలాల్లో లోటు, 85 మండలాల్లో తీవ్ర లోటు వర్షపాతం నమోదైందని వివరించారు. వర్షాభావ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని రైతులకు సాంకేతిక సూచనలు అందించాలని వ్యవసాయ శాఖ అధికారులకు సూచించారు. ప్రభుత్వ, స్థానిక సంస్థల పాఠశాలలు, ప్రీ-ప్రైమరీ పాఠశాలలు, కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాలు, తెలంగాణ మోడల్ స్కూళ్లలో 2026--27 విద్యా సంవత్సరానికి సంబంధించిన విద్యార్థుల నమోదు ప్రక్రియను వేగవంతం చేయాలని తెలిపారు. జిల్లాల కలెక్టర్లు ప్రతిరోజూ నమోదు పురోగతిని సమీక్షిస్తూ లక్ష్య సాధనకు ప్రత్యేక కార్యాచరణ చేపట్టాలని సూచించారు. ప్రీ-ప్రైమరీ విభాగాల ఏర్పాటు, బోధకుల నియామకాలు, ఫర్నిచర్, బోధనా సామగ్రి కొనుగోళ్లు, యూడైస్ డేటా నవీకరణ వంటి పనులను వెంటనే పూర్తి చేయాలని ఆదేశించారు. గ్రామస్థాయిలో ప్రజాప్రతి నిధులు, ఉపాధ్యాయులు, విద్యాశాఖ అధికారులు, తల్లిదండ్రుల సమన్వయంతో ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల ప్రవేశాలను పెంచాలని సూచించారు. రాష్ట్రవ్యాప్తంగా నిర్మాణంలో ఉన్న యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్ల పనులను వేగవంతం చేసి నిర్ణీత గడువులో పూర్తి చేయాలని, అలాగే సెప్టెంబర్ 30లోపు కేంద్రీకృత వంటశాలలను పూర్తి చేసి వినియోగంలోకి తీసుకురా వాలని ఆదేశించారు. త్రాగునీటి సరఫరా ప్రభుత్వ అత్యంత ప్రాధాన్య అంశమని పేర్కొంటూ, అమృత్--2.0 పథకం కింద పైప్‌లైన్లు, ఓవర్ హెడ్ ట్యాంకులు, అంతర్గత పంపిణీ వ్యవస్థల పనులను వేగంగా పూర్తి చేయాలని సూచించారు. గ్రామాలు, పట్టణాల్లో త్రాగునీటి సరఫరాలో ఎలాంటి అంతరాయం లేకుండా అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని, పనుల నాణ్యత విషయంలో రాజీ పడొద్దని స్పష్టం చేశారు. వర్షాకాలంలో సీజనల్ వ్యాధుల నియంత్రణపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించిన ప్రధాన కార్యదర్శి, రాష్ట్రంలోని 33 జిల్లాల్లో కంట్రోల్ రూమ్‌లు, ర్యాపిడ్ రెస్పాన్స్ టీమ్‌లు సిద్ధంగా ఉంచాలని సూచించారు. ప్రతి శుక్రవారం "డ్రై డే" కార్యక్రమం నిర్వహిస్తూ దోమల నివారణ, లార్వా నిర్మూలన, ఫాగింగ్, పారిశుద్ధ్య కార్యక్రమాలు చేపట్టాలని తెలిపారు. డెంగ్యూ, చికెన్‌గున్యా, మలేరియా కేసులు తగ్గినప్పటికీ టైఫాయిడ్‌పై ప్రత్యేక నిఘా కొనసాగిం చాలని ఆదేశించారు. గర్భిణుల ఆరోగ్య సంరక్షణ, ఆసుపత్రుల్లో మందులు, పరీక్షా కిట్లు, రక్త నిల్వలు, అంబులెన్స్ సేవలు, అత్యవసర వైద్య సదుపాయాలు ఎల్లప్పుడూ సిద్ధంగా ఉండేలా చూడాలని సూచించారు. మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ, ప్రభుత్వ ఆదేశాల మేరకు రైతులకు నాణ్యమైన విత్తనాలు, ఎరువులు అందుబాటులో ఉంచడంతో పాటు ప్రత్యామ్నాయ పంటల సాగుపై అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. త్రాగునీటి సరఫరాపై నిరంతర పర్యవేక్షణ కొనసాగుతోందని, ప్రభుత్వ పాఠశాలలను క్రమం తప్పకుండా సందర్శిస్తూ విద్యార్థులకు అవసరమైన సదుపాయాలు కల్పిస్తున్నామన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి. చంద్రయ్య, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి కిషన్, జిల్లా వ్యవసాయ అధికారి సురేఖ, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ నరేందర్ రాథోడ్, జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వర్ రావు, ముఖ్య ప్రణాళిక అధికారి, మున్సిపల్ కమిషనర్లు, మిషన్ భగీరథ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## చలో పాడేరు ర్యాలీ విజయవంతం చెయ్యాలి

**పాడేరు:** రాష్ట్ర ప్రభుత్వం జీవో నంబర్ 3కి ప్రత్యామ్నాయ జీవోను వెంటనే జారీ చేసి, ముఖ్యమంత్రి ఇచ్చిన హామీని అమలు చేయాలని నిరుద్యోగుల సంఘం కన్వీనర్ సాగిన సత్యనారాయణ పడాల్ డిమాండ్ చేశారు. అలాగే, 1/70 చట్టాన్ని రద్దు చేయాలని కోరుతూ సుప్రీంకోర్టులో దాఖలైన పిటిషన్‌పై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తమ వైఖరిని వెంటనే ప్రకటించాలని ఆయన కోరారు. అదేవిధంగా అల్లూరి జిల్లాను జోన్?1లోనే కొనసాగించాలని విజ్ఞప్తి చేశారు. ఈ డిమాండ్ల సాధన కోసం శుక్రవారం (జూలై 17) ఉదయం 10 గంటల నుంచి పాడేరు జూనియర్ కళాశాల మైదానం నుంచి భారీ ర్యాలీ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఆదివాసుల హక్కులు, భవిష్యత్ తరాల ప్రయోజనాల పరిరక్షణ కోసం ఆదివాసులు, నిరుద్యోగ యువత, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని ర్యాలీని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

## 18న కాగజ్‌నగర్‌లో ఉచిత కెరీర్ మార్గదర్శక శిక్షణ

**హైదరాబాద్ నుండి నిపుణులతో తరగతులు - కలెక్టర్ కె.హరిత**
**ఉన్నత చదువులపై విద్యార్థులకు అవగాహన**



**ఆసిఫాబాద్ జులై 16 ప్రజా జ్యోతి** జిల్లాలోని విద్యార్థుల భవిష్యత్తుకు దిశానిర్దేశం చేసేందుకు ఈ నెల 18వ తేదీన కాగజ్‌నగర్ మండల కేంద్రంలోని ఎస్‌పిఎం లో ఉచిత కెరీర్ మార్గదర్శక శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ కె.హరిత తెలిపారు. గురువారం ఆమె మాట్లాడుతూ ఉదయం 10 గంటల నుండి ఈ కార్యక్రమం ప్రారంభమవుతుందని చెప్పారు. 3 సెషన్లుగా శిక్షణ ఇవ్వనున్నామన్నారు. ఈ కార్యక్రమానికి హైదరాబాద్ నుండి వాణిజ్య పన్నుల శాఖ పదవీ విరమణ పొందిన సంయుక్త కమిషనర్ అనురాధ తో పాటు మరో 4 మంది నిపుణులు హాజరై విద్యార్థులకు శిక్షణ ఇస్తారని వివరించారు. 10వ తరగతి, ఇంటర్మీడియట్ తర్వాత ఏ కోర్సులు ఎంచుకోవాలి, ఉన్నత విద్యలో ఉన్న అవకాశాల గురించి విద్యార్థులకు క్షుణ్ణంగా వివరిస్తామన్నారు. జిల్లాలోని పాఠశాలలు, కళాశాలల విద్యార్థినీ విద్యార్థులు ఈ అవకాశాన్ని వినియోగించుకుని తమ భవిష్యత్తును తీర్చిదిద్దుకోవాలని కలెక్టర్ సూచించారు.

## కొర్ర చందర్ కుటుంబానికి న్యాయం చేయాలి

**కారుణ్య నియామకం, ఆర్థిక సహాయం అందించాలని డిమాండ్**

**అరకులోయ :** అల్లూరి సీతారామరాజు జిల్లా, అరకులోయ మండలం, మాదాల గ్రామ పంచాయతీ పరిధిలోని ముసిరిగూడ గ్రామానికి చెందిన ఆంధ్రప్రదేశ్ ఖనిజాభివృద్ధి సంస్థ( ఏపీఎండీసి )ప్రధాన కార్యాలయం, విజయవాడలో ట్రైనీ ఉద్యోగిగా దాదాపు 20 సంవత్సరాల పాటు సేవలందించిన కొర్ర చందర్ బుధవారం అనారోగ్యంతో మృతి చెందడం పట్ల తీవ్ర సంతాపం వ్యక్తం చేస్తూ, ఆయన కుటుంబానికి న్యాయం చేయాలని టీఆర్ హెచ్ఆర్, ఏసీపి సౌత్ ఇండియా జాయింట్ సెక్రటరీ, అరకులోయ మండల చైర్మన్ వంతల ప్రసాద్ రావు ఆధ్వర్యంలో గురువారం నివాళు లర్పించారు. అనంతరం కొర్ర చందర్‌కు ఘనంగా నివాళులర్పించి, ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ సందర్భంగా వంతల ప్రసాద్ రావు మాట్లాడుతూ, రెండు దశాబ్దాల పాటు ఏపీఎండీసీ అభివృద్ధికి అంకితభావంతో సేవలందించిన కొర్ర చందర్ శాశ్వత ఉద్యోగం కోసం ఎదురుచూస్తూనే మృతి చెందడం అత్యంత బాధాకరమన్నారు. కుటుంబానికి ప్రధాన ఆధారంగా ఉన్న ఆయన మరణంతో కుటుంబ సభ్యులు తీవ్ర ఆర్థిక, సామాజిక, మానసిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఏపీఎండీసీ యాజమాన్యం మానవతా దృక్పథంతో స్పందించి, మృతుడు కొర్ర చందర్ కుటుంబ సభ్యుల్లో ఎవరికైనా ఉద్యోగ అవకాశాలు కల్పించాలన్నారు. కారుణ్య నియామకం కింద ఉద్యోగం కల్పించడంతో పాటు, తక్షణ ఆర్థిక సహాయాన్ని అందించాలని డిమాండ్ చేశారు. అలాగే దీర్ఘకాలంగా ట్రైనీ ఉద్యోగులుగా సేవలందిస్తున్న వారి సమస్యలను ప్రభుత్వం, సంస్థ యాజమాన్యం ప్రత్యేకంగా పరిగణించి చర్యలు చేపట్టాలని కోరారు.